పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 81 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 22-6-2026 పేజీలు 12 వెల 5/-

# నీట్ కఠినం

## బెంబేలెత్తించిన ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలు

- కాస్త సులువుగా వృక్ష, జంతుశాస్త్రాలు
- ఈసారి కటాఫ్ తగ్గిపోవచ్చన్న నిపుణులు
- నిమిషం ఆలస్యమైనా అనుమతించని అధికారులు.. విద్యార్థుల కన్నీళ్లు
- కాన్వాయ్‌తో అభ్యర్థులకు ఇబ్బందికావొద్దని 45నిమిషాలు ఢిల్లీ ఎయిర్‌పోర్టులోనే మోదీ



**హైదరాబాద్, జూన్ 21 మీడియా టుడే**
ఉద్విగ్నభరిత వాతావరణం మధ్య నీట్-2026 పునః పరీక్ష పూర్తయింది. దేశవ్యాప్తంగా 5,440 కేంద్రాలలో పరీక్ష కోసం 22.74 లక్షల మంది రిజిస్టర్ చేసుకోగా, 19.95 లక్షల మంది పరీక్ష రాసినట్టు ఎన్‌టీఏ తెలిపింది. తెలంగాణలోని 208 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష కోసం 73,059 మంది రిజిస్టర్ చేసుకోగా, 65,087 మంది (89.09 శాతం) హాజరయ్యారు. పరీక్ష కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు.. నిర్ధారిత సమయం తర్వాత నిమిషం ఆలస్యంగా వచ్చినా అభ్యర్థులను పరీక్షకు అనుమతించలేదు. గూగుల్ మ్యాప్స్‌లో లొకేషన్ తప్పుగా చూపించడం, ట్రాఫిక్ జామ్‌లు, హాల్‌టికెట్లలో పేర్కొన్న వివరాల్లో గందరగోళం వంటి కారణాలతో వేలాది మంది అభ్యర్థులు సమయానికల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోలేకపోయారు.

# హోర్ముజ్ మళ్లీ మూత

## ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా జలసంధిని మూసేసిన ఇరాన్

- ఇరాన్ చర్యను ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- దాడులు ఆపకపోతే ఇరాన్‌ను లేకుండా చేస్తామని హెచ్చరిక
- హోర్ముజ్ జలసంధిలో తామే టోల్ వసూలు చేస్తామని ప్రకటన
- ప్రపంచానికి మళ్లీ చమురు కష్టాలు?
- హోర్ముజ్ బంద్‌కు ట్రంపే కారణం: జర్మనీ
- స్విట్జర్లాండ్‌లో చర్చలు.. ఇరాన్ వాకౌట్




**వాషింగ్టన్/ టెహ్రాన్, జూన్ 21: మీడియా టుడే**
నాలుగు నెలల సంక్షోభం తర్వాత నాలుగు రోజుల క్రితమే తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి మళ్లీ మూతపడింది. చమురు కష్టాలు తీరబోతున్నాయని ప్రపంచం ఊపిరి పీల్చుకునేలోపే తిరిగి మొదలయ్యాయి. సుదీర్ఘ చర్చల తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదరటంతో ఈ నెల 17వ తేదీనే జలసంధిని ఇరాన్ తెరిచింది. యుద్ధం వల్ల దాదాపు 110 రోజులపాటు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయిన చమురు నౌకలు మెల్లగా గమ్యంవైపు కదిలాయి. కొన్ని నౌకలు జలసంధిని దాటాయి. అంతలోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేయటంతో ఆగ్రహించిన ఇరాన్ జలసంధిని శనివారం మూసివేసింది. అయితే, జలసంధి తెరిచే ఉందని శనివారం ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆదివారం అది మూతపడిందని పరోక్షంగా ఒప్పుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపించారు. పశ్చిమాసియాలో తన మిలీషియా గ్రూపుల ద్వారా దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఆయన ఆదివారం పోస్టు పెట్టారు. 'ఇరాన్ తన మిలీషియా గ్రూపులతో దాడులకు పాల్పడుతూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఎంవోయూ ప్రకారం 60 రోజుల్లో శాశ్వత శాంతి ఒప్పందం కుదరకపోయినా, ఇరాన్ ఈ పరోక్ష దాడులు ఆపకపోయినా ఆ దేశంపై గతంకంటే భీకరంగా దాడులు చేస్తాం. ఇరాన్ అనే దేశమే లేకుండా చేస్తాం' అని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి ఎప్పటికీ స్వేచ్ఛాయుత వాణిజ్య రవాణా మార్గంగా ఉంటుందని చెప్తూ వచ్చిన ట్రంప్.. తాజాగా మాట మార్చారు. జలసంధిలో తామే టోల్ వసూలు చేస్తామని ప్రకటించారు. 'ఈ 60 రోజులు జలసంధిలో ఎలాంటి టోల్ ఫీజు ఉండదు. 60 రోజుల్లో ఇరాన్ మాతో శాశ్వత శాంతి సంధి కుదుర్చుకుంటే ఆ తర్వాత కూడా టోల్ వసూలు ఉండదు. కానీ, శాంతి ఒప్పందం కుదరకపోతే మాత్రం మేమే టోల్ ఫీజు వసూలు చేస్తాం. పర్షియన్ గల్ఫ్‌లోని దేశాల రక్షణకు గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో మేము చేసిన, చేసే వ్యయాలకు గాను ఆ దేశాలు రక్షణ పన్ను చెల్లించాల్సిందే. అందుకోసం మేమే హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల నుంచి టోల్ వసూలు చేస్తాం' అని ప్రకటించారు.

# గ్రామానికో యోగా కేంద్రం

## ఇంటింటికీ యోగా, సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం


- సాంకేతికతకు ఆధ్యాత్మికతను జోడిస్తే తిరుగులేదు
- ఆగస్టు 15 నుంచి సంజీవని అమలు
- సంజీవనిలో యోగా.. జంక్ ఫుడ్ దూరం పెట్టండి
- వచ్చే ఏడాది తిరుపతిలో యోగాంధ్ర నిర్వహణ
- భారత శక్తిని ప్రపంచానికి చాటుతున్న మోదీ
- యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాందేవ్‌తో కలిసి ఆసనాలు వేసిన సీఎం, మంత్రులు




**విజయవాడ, జూన్ 21: మీడియా టుడే**
ఇంటింటికీ యోగా, సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో యోగా కేంద్రాలను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబాతో కలిసి పలు యోగాసనాలు వేశారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సీఎం చంద్రబాబు యోగా చేశారు. విద్యార్థులు, యువతీ యువకులతో ఇందిరాగాంధీ స్టేడియం నిండిపోయింది. అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కూడా యోగాసనాలు వేశారు. ఉదయం 5 గంటల నుంచే రాందేవ్ బాబా యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో రాందేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం మరువలేనిదన్నారు. బాబాతో తనకు 40 ఏళ్లుగా పరిచయం ఉందని, యోగాను ప్రజలకు చేరవేయడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. మోదీ చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారంటే అది భారతదేశం ప్రపంచానికి అందించిన సంపదని కొనియాడారు. "ప్రపంచానికి భారత్ విశ్వగురు. ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారత్ ఒక్కటే. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా ఉంచేది యోగా. సాంకేతికత, ఆధ్యాత్మికతను అనుసంధానం చేసుకుని వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. వ్యాయామాలు శరీరానికి శక్తినిస్తే, శారీకంగా, మానసికంగా బలంగా ఉంచేది యోగా మాత్రమే. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం." అని సీఎం పిలుపు నిచ్చారు. యో గాను మరింతగా విస్తరించేందుకు ప్రతినెలా రాందేవ్ బాబా రాష్ట్రానికి రావాలని కోరారు. "యోగాంధ్ర-2025 విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం. ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం. 1.33 లక్షల సెంటర్లలో కోటి మందికి పైగా యోగా సాధన చేశారు. ఇంటింటికీ యోగా చేరాలి. ప్రజారోగ్యం బాగుండాలి. ఇదే ప్రభుత్వ లక్ష్యం." అని చంద్రబాబు తెలిపారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తామన్నారు. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని చెప్పారు. "స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తాం.

# థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో దుమారం!

- కశ్మీర్‌లో సాధారణ పరిస్థితి నెలకొంటోందన్న
- కాంగ్రెస్ సీనియర్ నేత.. మండిపడ్డ సొంత పార్టీ నేతలు



**న్యూఢిల్లీ, జూన్ 21: మీడియా టుడే**
జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ చేసిన వ్యాఖ్యలతో ఆ పార్టీలో దుమారం రేగింది. థరూర్ పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా మాట్లాడారంటూ కాంగ్రెస్ నేతలే అగ్గి మీద గుగ్గిలమవుతున్నారు. జమ్మూ కశ్మీర్ పర్యటనకు వెళ్లిన థరూర్.. అక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో భేటీ అయ్యారు. అనంతరం ఎక్స్ వేదికగా స్పందించారు. 'శ్రీనగర్‌లో ఎల్జీ మనోజ్ సిన్హాతో అద్భుత సమావేశం జరిగింది. జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంలో ప్రోత్సాహకరమైన పురోగతిపై చర్చించాం. నేను చేరుకునే సరికి ఆయన కశ్మీరీ రచయి తల సంఘం, మహిళా సంఘాల నేతలతో మాట్లాడుతున్నారు. ఈ సానుకూల ధోరణిని స్వాగతిస్తున్నా.. ఇంకా ఎన్నో సవాళ్లున్నాయి. చేయాల్సిందీ చాలానే ఉంది. కానీ కొంతకాలం తర్వాత సానుకూల భావనతో సమావేశం నుంచి వెనుదిరిగా..' అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే థరూర్ తీరుపై జమ్మూ కశ్మీర్ లోని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రవీందర్ శర్మ విరుచుకుపడ్డారు. థరూర్ క్షేత్రస్థాయి వాస్తవాలను అర్థం చేసుకోవడానికి కశ్మీర్ లోయ ప్రజల్ని కలిసి మాట్లాడితే బాగుండేదని పేర్కొన్నారు. మరోవైపు థరూర్ వ్యాఖ్యలను బీజేపీ అధికార ప్రతినిధి అభిజీత్ జస్రోటియా సమర్థించారు. 'ఇందులో ఆశ్చర్యం ఏముంది. కాంగ్రెస్ ఎన్ని ఆరోపణలు చేస్తున్నా.. క్షేత్రస్థాయి గణాంకాలు మరోలా ఉన్నాయి. గత 18 నెలల్లో ఒక్క యువకుడు కూడా ఉగ్రవాదుల్లో చేరలేదు' అని పేర్కొన్నారు.

# సముద్ర రంగంలో నిర్ణాయక శక్తిగా భారత్!

**కోల్‌కతా,జూలై 21 మీడియా టుడే** సముద్ర రంగంలో పట్టు సాధించకుండా ఏ దేశమూ గొప్ప శక్తిగా ఎదగలేదని... అభివృద్ధి, సంపద, భద్రత అన్నీ సముద్రాలతోనే ముడిపడి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్ కూడా కేవలం రక్షణ పరికరాలు కొనుగోలు చేసే దేశంగానే మిగిలిపోకుండా.. వాటిని ఉత్పత్తి చేసే దేశంగా ఎదుగుతోందని చెప్పారు. తద్వారా రానున్న కాలంలో సముద్ర రంగంలో ప్రపంచ స్థాయి నిర్ణయాలు తీసుకునే శక్తిగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లలో 40కి పైగా యుద్ధ, సర్వే నౌకలు, జలాంతర్గాములు భారత నౌకాదళంలో చేరాయని.. మరో 45 నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. అత్యాధునిక స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ దునగిరి', సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంశోధక్', జలాంతర్గామి వ్యతిరేక యుద్ధనౌక 'ఐఎన్ఎస్ అగ్రయ్' అనే మూడు నౌకలను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించి.. జాతికి అంకితం చేశారు.

### డిజిటల్ సేవలకు గుర్తింపుగా

# స్కోచ్అవార్డు

## టీ-ఫైబర్‌ను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జూన్ 21 మీడియా టుడే**
రాష్ట్రంలో నాణ్యమైన డిజిటల్ సేవలను అందించే దిశగా చర్యలను వేగవంతం చేయాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం టీ-ఫైబర్‌ను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలు, ప్రభుత్వ సంస్థలకు టీ-ఫైబర్ సేవలను ప్రాధాన్యతా క్రమంలో విస్తరించాలని సంస్థ ఎండీ పన్నీరు వేణుప్రసాద్‌కు సూచించారు. గ్రామాలకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించడంతో పాటు, ఈ-గవర్నెన్స్ సేవలకు బలమైన డిజిటల్ మౌలిక వసతులు కల్పించడంలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ.. 'తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్' (టీ-ఫైబర్)కు ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు-2026 దక్కింది. ఈ మేరకు న్యూఢిలీల్లో 'వికసిత్ భారత్ కోసం నియంత్రణ చట్రం' అనే అంశంపై నిర్వహించిన 108వ స్కోచ్ సదస్సులో టీ-ఫైబర్ ఎండీ వేణుప్రసాద్ ఈ అవార్డును అందుకున్నారు.

# మనం చెబితే నమ్మేస్తారా!?

- జగన్ స్కెచ్‌పై కాపు నేతల్లోనే సందేహం - అధికారంలో ఉండగా కాపులపై విద్వేషం
- రిజర్వేషన్లు, నిధుల్లో ఆ వర్గానికి అన్యాయం - కాపుల ఓట్లే అక్కర్లేదన్నట్లుగా జగన్ వైఖరి
- ఆ విషయాలపై చర్చ జరిగితే అసలుకే మోసం - 'ఆత్మీయ భేటీ'లో పాల్గొన్న నేతల్లో ఆందోళన
- కీలక అంశాలు చర్చకు రాకుండా సీనియర్ల కట్టడి - కాపులకు మళ్లీ దగ్గరకావడంపైనే చర్చించాలని స్పష్టీకరణ




**కాకినాడ,జూన్ 21: మీడియా టుడే**
'వైసీపీని కాపులు నమ్ముతారా? వారికి అండగా ఉంటామని చెబితే విశ్వసిస్తారా?'... వైసీపీలోని కాపు నేతల్లోనే తలెత్తుతున్న ప్రశ్నలివి! కాపులను పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టాలని, వారి ఓట్లను చీల్చాలనే ప్రణాళికలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన తొలి సమావేశంలో ఇలాంటి అనేక సందేహాలు తలెత్తాయి. తాము ఈ అజెండాతో వెళితే... నాడు కాపులకు జగన్ చేసిన అన్యాయా లన్నీ చర్చకు వస్తాయని, అప్పుడు అసలుకే మోసం వస్తుందని పలువురు కాపునేతల్లో ఆందోళన వ్యక్తమైంది. ఎందుకంటే... నాడు కాపు రిజర్వేషన్లను జగన్ రద్దు చేశారు. పవన్ కల్యాణ్‌పై అదేపనిగా విరుచుకుపడ్డారు. కాపు కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. ఒకరకంగా చెప్పాలంటే... 'మీ ఓట్లు మాకు అక్కర్లేదు' అనేలా వ్యవహరించారు. ఇప్పుడేమో కాపుల ఓట్లు చీల్చండి అంటూ వైసీపీలోని ఆ సామాజిక వర్గ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా... ఆ పార్టీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నేతృత్వంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని వెంకటాయపాలెంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్‌నాథ్, కురసాల కన్నబాబుతోపాటు నియోజకవర్గ ఇన్‌చార్జి స్థాయిలో ఉన్న సుమారు పాతికమంది నేతలు పాల్గొన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... కాపు సామాజిక వర్గాన్ని వైసీపీకి మళ్లీ చేరువ చేసి, జగన్ అధికారంలోకి రావాలంటే ఏం చేయాలని సీనియర్లు అడిగారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో కాపులకు అన్యాయం చేసిందని, పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్నప్పటికీ ఆ వర్గానికి మేలు జరగలేదని తమ సామాజికవర్గంలోకి బలంగా వెళ్లేలా చూడాలని సూచించారు. కూటమివైపు ఉన్న కాపు ఓటు బ్యాంకు దెబ్బతీసేలా చూడాలన్నారు.

### దేశాన్ని మోదీ నాశనం

# చేస్తున్నారు: ఖర్గే

**బెంగళూరు, జూన్ 21 మీడియాటుడే**



ప్రధాని మోదీ భారత్‌ను.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచాన్ని నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మండిపడ్డారు. ఈ ఇద్దరూ తాము మంచి మిత్రులమని చెప్పకొంటారని.. ఇద్దరూ తమ తమ దేశాలకు అప్రతిష్ఠ తెస్తున్నారని ఆరోపించారు. ఆదివారం బెంగళూరు ప్యాలెస్ గ్రౌండ్‌లో కర్ణాటక పీసీసీ అధ్యక్షుడిగా బీకే హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమ సభలో ఖర్గే మాట్లాడారు. 'ఆద్వాణీ.. రాముడి గుడి కోసం దేశమంతటా యాత్ర చేశారు. అప్పట్లో ఇటుకలు, బంగారం విరాళాలుగా వచ్చాయి? అవి ఏమయ్యాయో తెలియదు. ప్రస్తుతం రామాలయ నిర్మాణానికి రూ.5 వేల కోట్ల విరాళాలు వచ్చినట్లు తెలుస్తోంది. అర్చకులు డబ్బు దోచుకుంటున్నట్లు తెలిసింది. రాముడి పేరిట లూటీ జరుగుతోంది. విరాళాల పెట్టెల్లోని డబ్బు ఎక్కడికో వెళ్తోంది. దీని వెనుక మోదీ సొంత మనుషులు ఉన్నారా.. ఇంకెవరైనా ఉన్నారా అనేది దర్యాప్తు జరపాలి' అని డిమాండ్ చేశారు. ఖర్గే మాట్లాడేందుకు లేచిన సమయంలో 'డీకే డీకే' అంటూ కొందరు కార్యకర్తలు బిగ్గరగా నినాదాలు చేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీడియా టుడే
సోమవారం, జూన్ 22, 2026

# ప్రజాధనంతో వేసిన కొత్త రోడ్డుకు ప్రైవేట్ స్కూల్ గండి..!


**డ్రైనేజీ పైప్‌లైన్ కోసం రాత్రికి రాత్రే బీటీ రోడ్డును తవ్విన యాజమాన్యం స్థానికుల ఆగ్రహం**

**అనుమతులు లేకుండానే తవ్వకాలా. - అధికారుల మౌనంపై ప్రశ్నలు**

**ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన రోడ్డు ధ్వంసం.. - బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**రాంబజార్‌లో ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న తవ్వకాలు - కౌన్సిలర్‌కు సమాచారం ఉందా..? లేక మౌన సమ్మతమేనా..?**

**ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసే హక్కు ప్రైవేట్ సంస్థలకు ఎవరిచ్చారు..?**



**జగిత్యాల మీడియా టుడే - జూన్ 21**
జగిత్యాల రాంబజార్‌లో ప్రజాధనంతో నిర్మించిన కొత్త బీటీ రోడ్డును ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం తవ్వివేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే మున్సిపల్ అధికారులు ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రోడ్డును రాత్రికి రాత్రే తవ్వి పైప్‌లైన్ వేయడం పట్ల కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం నుంచి వెలువడే మురుగునీటిని ప్రధాన డ్రైనేజీలోకి మళ్లించేందుకు యాజమాన్యం ఈ చర్యకు పాల్పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాల వైపునే డ్రైనేజీ సౌకర్యం ఉన్నప్పటికీ, రోడ్డుకు అవతలి వైపు కనెక్షన్ ఇచ్చేందుకు కొత్తగా వేసిన బీటీ రోడ్డును అడ్డంగా తవ్వారని వారు పేర్కొంటున్నారు. రాంబజార్ రహదారి నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది పాదచారులు ప్రయాణించే ప్రధాన మార్గం. తవ్విన గుంతను సరిగా పూడ్చకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అనుమతులు తీసుకున్నారా..? లేక అధికారుల పలుకుబడితో నిబంధనలను పక్కనపెట్టారా..? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఈ ఘటనపై మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పూర్తి విచారణ జరిపించాలని, అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినట్లయితే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, భారీ జరిమానా విధించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే దెబ్బతిన్న రోడ్డును సదరు యాజమాన్యం ఖర్చులతోనే మున్సిపల్ ప్రమాణాల ప్రకారం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాలనీ ప్రతినిధులు హెచ్చరించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 21**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది యోగా సాధనలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ ´ంజయ్ కుమార్ మాట్లాడుతూ యోగాభ్యాసంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు లభిస్తున్న ఆదరణ భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ఎంతో ఉపయుక్తమని, యువత ఆరోగ్య పరిరక్షణకు యోగాభ్యాసం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం సాధించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సుజాత, ఆయుష్ శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# విజ్‌డమ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి యోగా, ధ్యానం అవసరం -- వక్తలు**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్21,మీడియా టుడే.**
విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ మరియు ఏకాగ్రత పెంపొందించడమే లక్ష్యంగా నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 10 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ, వరంగల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 320 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా నిపుణులు విద్యార్థులకు పలు యోగా ఆసనాలను ప్రదర్శిస్తూ వాటి ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు యోగా మరియు ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి శివజ్యోతి మాట్లాడుతూ, ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం ధ్యానం, యోగాకు కేటాయిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని సూచించారు. విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్ గారు మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా నైతిక విలువలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యతో పాటు ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమనే భావనతో యోగా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను యోగా, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల వైపు ప్రోత్సహించాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణానికి బలమైన పునాది అవుతారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిస్తూ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా

# కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా యోగా కార్యక్రమాలు




**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 21**
చిన్నం బావి మండల పరిధిలోని కొప్పునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంత ´ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని యోగాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, యోగా అనేది భారతదేశానికి చెందిన ప్రాచీన సంప్రదాయమని, ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్నిపెం పొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 2014లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి వేదికగా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని, అదే ఏడాది డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్21ను అంతర్జాతీయయోగాదినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ నిర్ణయానికి ప్రపంచవ్యాప్తంగా 170కు పైగా దేశాలు మద్దతు తెలిపాయని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంమెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఆయన విద్యార్థులకు వివరించారు. నిత్య జీవితంలో యోగాను భాగంగాచేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు జి. మధు, అనూషమాట్లాడుతూ, యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న కలిసి యోగా ఆసనాలను నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 21 :**
ఆర్మూర్ పట్టణంలో గల క్షత్రియ కళ్యాణ మండపంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యానగర్ యోగ కమిటీ మరియు పతంజలి యోగ మిత్రుల ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్య నగర్ యోగ సెంటర్ ను ఆర్మూర్ మాజీ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి, ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని గత సంవత్సరం నుండి మాజీ ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి మరియు పతంజలి యోగ మిత్రులు థోండి జయరాజ్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం ఉదయం జయరాజ్ హవన పూజా యజ్ఞ కార్యక్రమంతో ప్రారంభించారు. అనంతరం యోగా మాస్టర్ రజనీకాంత్ మరియు జెంటిల్ కిడ్స్ ప్రకాష్ ఆధ్వర్యంలో యోగ సాధకులు 108 సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఎస్.కే ఆర్మూర్ సమాజ్ అధ్యక్షులు రెడ్డి ప్రకాష్ మాట్లాడుతూ యోగా మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యానగర్ యోగ కమిటీ సభ్యులు కొంగి మనోహర్ మాట్లాడుతూ యోగ ద్వారా కలిగే శారీరక, మానసిక దృఢత్వం, ఏకాగ్రత, ప్రశాంతత వంటి ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా మిత్రులు మీనా రాకేష్, రజనీకాంత్, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, విజయ్ మనోహర్, నరేష్, రాకేష్, శ్రీనివాస్, శ్రవణ్, గణేష్, మురళి, సుంకే శ్రీనివాస్, డిష్ శ్రీనివాస్, గణేశ్, సురేష్ నాయుడు, సుభాష్, మనోజ్, మోహన్, బాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు సుమారు 100 మంది వరకు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# తెలంగాణ సిద్ధాంతకర్త" మరియు "తెలంగాణ పితామహుడి" కి ఘన నివాళులు

**ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా**

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాళులు**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:**
తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక, ఉద్యమానికి సిద్ధాంతకర్త, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. పదవులు, ప్రలోభాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన జీవిత లక్ష్యంగా మలుచుకున్న మహోన్నత వ్యక్తిత్వం ఆచార్య జయశంకర్ గారిదని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వారి ఆలోచనలు, త్యాగం, నిబద్ధత నేటికీ తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ సార్ కలలు కన్న సమానత్వం, అభివృద్ధి, ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం మనమంతా కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ గారు ప్రముఖ విద్యావేత్తగా మరియు సామాజిక కార్యకర్తగా ఉంటూ ఆయన తన జీవితాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితం చేశారు అని ముఖ్యమంత్రి అన్నారు.

# "ఊరు మనధీరా... ఈ వాడ మనధీరా"మరియు "రాజిగా ఓరి రాజిగా" వంటి విప్లవాత్మక పాటలకు ప్రసిద్ధి దివంగత ప్రజాకవి, సాహిత్య దిగ్గజం గూడా అంజయ్య (అంజన్న)

**"నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు"అనే ప్రజాదరణ పొందిన**

**ప్రసిద్ధ తెలంగాణ పాట రచయిత గూడ అంజయ్య**

**ప్రజాకవి,సాహితీవేత్త స్వర్గీయ గూడ అంజయ్య గారి వర్ధం**

**తి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాళులు**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:**
ప్రజల బాధలను అక్షరాలుగా మలిచి, అణగారిన వర్గాల ఆకాంక్షలకు తన కలంతో స్వరం ఇచ్చిన ప్రజాకవి, సాహితీవేత్త స్వర్గీయ గూడ అంజయ్య గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. గూడ అంజయ్య గారి రచనలు కేవలం సాహిత్యపరంగానే కాకుండా సమాజాన్ని ఆలోచింపజేసిన చైతన్య దీపాలని, వారి పాటలు ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచి, పోరాట నినాదాలయ్యాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, మానవ విలువల కోసం వారు చేసిన సాహిత్య పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, గూడ అంజయ్య గారి ఆశయాలు, ఆలోచనలు, సాహిత్య వారసత్వం చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి, అణగారిన వర్గాలకు ఆయన చేసిన సేవలకు గౌరవసూచకంగా, ప్రతి సంవత్సరం ఇదే తేదీన(జూన్ 21)తెలంగాణ ప్రభుత్వం మరియు సాహిత్య సంఘాలు ఆయన వర్ధంతిని (వర్ధంతిని) జరుపుకుంటాయి.

# జగిత్యాల స్పెషల్ సబ్ జైలు లో యోగ దినోత్సవం.

**జగిత్యాల మీడియా టుడే జూన్ 21**





అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల స్పెషల్ సబ్ జైలు లో యోగ దినోత్సవాన్ని జైలు అధికారులు ఖైదీల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గత 12 రోజులు గా యోగ మాస్టర్ రమేష్ ఖైదిలకు యోగ ఆసనాలు నేర్పించి చేయించడం జరిగింది. యోగా ప్రాముఖ్యత గురించి ఖైదీలకు వివరించి వారితో యోగాసనాలు చేయించారు. స్పెషల్ సబ్ జైలు పర్యవేక్షణాదికారి మొగిలేష్ మాట్లాడుతూ యోగ ను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. నిత్యం యోగ చేయడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతామన్నారు. ఖైదిలు అందరూ తప్పని సరిగా ప్రతి రోజు యోగ ఆచారి ఆచరిస్తూ ఒత్తిడిని తప్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ దీప్యూటీ జైలర్ ఫయాజ్, సిబ్బంది మరియు ఖైదిలు పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా వీధి దీపాల బిగింపు

**18, 20 వాట్స్ ఎల్ఈడీ దీపాల ఏర్పాటు.. సర్పంచ్ జయమ్మ పర్యవేక్షణ**

**చిన్నంబావి, జూన్ 19 మీడియా టుడే న్యూస్**



చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలను బిగించారు. మొహరం పండుగ సందర్భంగా చేపట్టిన ఈ పనులను స్థానిక సర్పంచ్ కేతపోగు జయమ్మ పరిశీలించారు. కాలనీలో 18 వాట్స్, 20 వాట్స్ సామర్థ్యం గల ఎల్ఈడీ వీధి దీపాలను విద్యుత్ స్తంభాలకు అమర్చారు. గ్రామంలోని మిగతా వాడలలో కూడా త్వరలోనే వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, వార్డు సభ్యులు, వాటర్‌మ్యాన్ ఎల్లయ్య, వంశీ, శివకుమార్, కోటి, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో బీజేపీ,కాంగ్రెస్ మధ్య లెటర్ వార్

**తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసిన**

**తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:**
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఆ హామీలను నెరవేర్చాలని రాహుల్ గాంధీజీని డిమాండ్ చేస్తూ, ఆయనతో అపాయింట్‌మెంట్ కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అనుముల గారికి ఒక బహిరంగ లేఖ రాశాను. ముఖ్యమంత్రి స్పందించి, ఈ అపాయింట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడంలో విఫలమైతే, అది తెలంగాణకు, దాని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర ద్రోహమని నిర్ధారించబడుతుంది. (ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నాతో కలిసి చర్చలో పాల్గొనాలని కోరుకుంటే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు)

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 21 :**



ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పలు సమస్యలపై ఉప ముఖ్యమంత్రిని కలవడం జరిగింది. ఆర్మూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అలాగే పెండింగ్ బిల్లులను కాంట్రాక్టర్లకు విడుదల చేస్తే పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను సచివాలయంలో కలిసి విన్నవించారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని వెంటనే విడుదల చేస్తే పనులు పూర్తవుతాయని సానుకూలంగా స్పందించి అతి త్వరలో బిల్లులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు రాకేష్ రెడ్డి తెలిపారు. అనంతరం మంత్రి వాకిడి శ్రీహరిని కలిసి నందిపేట్ లో మినీ స్టేడియం కు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# గోకారం గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## యోగా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు : పాశం భాస్కర్

**మీడియా టుడే వలిగొండ జూన్ : 21**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో భాగంగా యోగ శిక్షకుడు రాధారపు మల్లేశం, భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథిగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి జీవనశైలిలో యోగ ఒక అంతర్భాగం అని , ప్రతి ఒక్కరు తప్పక యోగాను రోజువారి దిన చర్యలో భాగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షార్థులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు , ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి , బిజెపి జిల్లా, మండల నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మై సొల్ల రామ నర్సు, మంద నరసింహ, కందుల తానేష, మండల పదాధికారులు మందుల నాగరాజు, గంగాధారి దయాకర్, బైరు మల్లేశం, సైదులు రెడ్డి, కట్ట దానయ్య, బూత్ అధ్యక్షులు రమేష్, కృష్ణ, చెరుక దానయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## - బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

**పరిగి మీడియా టు డే జూన్ 21:-**



పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎంఆర్ఎఫ్ ) ఆపదలో ఉన్న కుటుంబాలకు వరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు. పరిగి ఎమ్మెల్యే సహకారంతో ఈరోజు చౌడాపూర్ మండలంలోని చాకలిపల్లి గ్రామం, చిన్న మేగ్య తండాకు చెందిన అంజమ్మ, రాజు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి బాధితుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, సొసైటీ డైరెక్టర్ మేకల భీమయ్య, గాజుల చంద్రశేఖర్, పెద్దబాయి విజయ్, గొడుగు బాలరాజ్, ఒక చెన్నయ్య, చెంచు వెంకటయ్య, వార్డ్ మెంబర్ రాజు, కేశవులు, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, గోపియా నాయక్, బొక్క నర్సింలు, రాములు, కొల్లి చెన్నయ్య, వడ్డే హనుమంతు, కావలి చెన్నయ్య, పెద్దబాయి శేఖర్, బుడగ జంగం చంద్రయ్య, చాకలి కేశవులు తదితరులు పాల్గొని చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మణికంఠ సేవాసమితి సభ్యుల యోగ డే వేడుకలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 21 :**



ఆర్మూర్ పట్టణంలోని మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో యోగా డే సందర్భంగా నగేష్ శర్మ గురు స్వామి చేతుల మీదుగా మామిడిపల్లి దత్తు గురు స్వామి, యోగా మాస్టర్ కు శాలువా, పూలమాలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగ కొరకై రోజు కొంత సమయం కేటాయించాలని యోగాతో మనిషి చాలా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యమంలో మణికంఠ సేవా సమితి అధ్యక్షులు చేపూర్ ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ చారి, ఉపాధ్యక్షులు కౌటికేవిజయ్, కోశాధికారి సురేష్ చారి, ప్రచార కార్యదర్శి గటడి గంగమోహన్, గురుస్వాములు మాలేపు అరుణ్, సలహా దారులు హరి కృష్ణ, మిక్సింగ్ శ్రీనివాస్, మహేష్, సభ్యులు మణిదీప్, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 21**:యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామ బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాన్న దశదినకర్మలో కార్యక్రమంలో ఏలే చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని అధ్యక్షులు లింగస్వామిని వారి కుటుంబ సభ్యులన్నీ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి హరీష్ యాదవ్ భూదాన్ పోచంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి యామిడి యాదిరెడ్డి మద్ది మధుసూదన్ రెడ్డి మచ్చ బాల మల్లేష్ దంతూరు బిజెపి పార్టీ కార్యకర్తలు నవీన్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్ మరియు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పునూతల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం




**నడిగూడెం, జూన్ 21(మీడియా టుడే)-:** ఖరీఫ్ సీజన్స్ సందర్భంగా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నడిగూడెం మండలం వల్లపురం గ్రామంలో గుడ్ మార్నింగ్ ఫార్మర్స్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య ( గోపి) గ్రామంలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు కూడా తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనక వ్యవసాయంతో భూసారం బాగా దెబ్బతిన్నదన్నారు. అలాగే పురుగు మందుల వాడకంతో కలుపు మందులు వాడకంతో మనుషులకి రోజురోజుకీ జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. ప్రస్తుత రోజుల్లో షుగర్ బీపీ కామన్ అయిందని తర్వాత క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధి కూడా కామన్ కాబోతుందని రైతులకు వివరించారు. కాబట్టి ప్రతిరోజు ప్రతి రైతు కూడా సహజ సిద్ధ పద్ధతులైన నెలసారం పెరిగేందుకు జీలుగ, పిల్లి పెసర జనుము లాంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేసుకోవాలన్నారు. అలాగే పశువులపెంట చెరువు మట్టి తోలుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. పంట దశలో ఘనజీవామృతం జీవామృతం లాంటి సహజసిద్ధ ద్రావణాలు పదార్థాలు వాడాలన్నారు. దీంతో నేలలో ఉన్న సూసైడ్ వీళ్ళకు పోషకాలు అంది భూసారం పెరిగేందుకు సూక్ష్మజీవులు కృషి చేస్తానన్నారు. అలాగే పంట దశలో పంటపై ఆశించే చీడ,పీడల నివారణ కోసం జీవామృతం, నీమాస్త్రం,తూటి కాడ కషాయం, దశ పత్రిక కషాయం, ఆవు మూత్రం పేడ ద్రావణం, పుల్లటి మజ్జిగ తదితర ద్రావణాలను పిచికారి చేస్తే సమర్థవంతంగా నివారించవచ్చు అన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు అర ఎకరంలో లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి : గుర్రం సృజన్



**మణుగూరు, జూన్ 21(మీడియా టుడే):** పట్టణంలోని కొత్త కొండాపురంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వార్డు కమిటీని నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గుర్రం సృజన్ ఆధ్వర్యంలో నియమించారు. కొత్త కొండాపురం వార్డు యువజన విభాగం అధ్యక్షునిగా కారం ఉదయ్, ఉపాధ్యక్షునిగా కాటిబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శిగా కాటిబోయిన జయంత్‌తో పాటు 20 మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం సృజన్ మాట్లాడుతూ, ప్రజల్లో మార్పు ప్రారంభమైందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం తగ్గిందన్నారు. ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, పార్టీ బలోపేతానికి యువశక్తి కీలకమని అన్నారు. భవిష్యత్తు యువతదేనని, యువ నాయకులు ప్రజల మధ్య ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు యువజన విభాగం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు బోశెట్టి రవిప్రసాద్, నియోజకవర్గ యువ నాయకుడు పద్దం శ్రీనివాస్, యువ నాయకులు జక్కం రంజిత్, ఆవుల శ్రీను, పార్టీ నాయకులు కారం నరసింహారావు, కోడి రామకృష్ణ, రాములు, కాలం కృష్ణ, నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో విత్తన మేళా

## - నాణ్యమైన విత్తనాలు, నానో ఎరువులపై రైతులకు అవగాహన.

**మణుగూరు, జూన్ 21(మీడియా టుడే):** మండలంలోని అన్ని రైతు వేదికలలో జూన్ 23న విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి వంగడాలైన బీపీటీ-5204, డబ్ల్యూజీఎల్-44, ఆర్ఎన్ఆర్-15048, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎమ్-7715 తదితర నాణ్యమైన విత్తనాలపై రైతులకు వివరించనున్నారు. అలాగే రైతులకు అవసరమైన విత్తనాల ప్రదర్శనతో పాటు విక్రయాలు కూడా నిర్వహించనున్నారు. అదనంగా నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగ విధానం, వాటి ప్రయోజనాలు, సమతుల్య ఎరువుల వాడకంపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై కూడా రైతులకు సూచనలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్, డీసీఎంఎస్ సీఈఓలు, విత్తన డీలర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మణుగూరు మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు

# NEET (UG)-2026 రీ-ఎగ్జామినేషన్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



మెదక్ జిల్లాలో నిర్వహిస్తున్న చీజుజు (ఖ+)-2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీచీూా) సెక్షన్--163 అమల్లో ఉన్నందున ఎవరూ గుంపులుగా నిలబడవద్దని, అనవసర రద్దీ సృష్టించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, పరీక్షా పత్రాలు పరీక్షా కేంద్రాల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రంగా చేరే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పరీక్షల పారదర్శకత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. జిల్లాలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నీట్-యూజీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూన్ 21.**



నీట్-యూజీ 2026 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఆదివారం నిర్వహించిన నీట్-యూజీ పరీక్షల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాల, కేంద్రీయ విద్యాలయం (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల పాఠశాలలు, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్-163 బీఎన్ఎస్ఎస్ (సెక్షన్-144 సీఆర్పీసీ) అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడాన్ని నిషేధించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలన్నీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని, ఎలాంటి కమ్యూనికేషన్ సిగ్నల్స్ అందకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు, వదంతులు ప్రచారం చేసి పరీక్షల ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీసు కార్యాలయం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే నిర్ధారణ లేని ఫార్వర్డ్ సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసినట్లయితే సంబంధిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్లపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యోగ భారతీయుల అమూల్య సంపద

- ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేయాలి: ఐటిడిఏ పీఓ బి. రాహుల్.
- ట్రైబల్ మ్యూజియం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.
- యోగా గురువు గుమలాపురం సత్యనారాయణకు ఘన సన్మానం.



**భద్రాచలం, జూన్ 21:** ప్రాచీన భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన యోగ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆవరణలో యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు జీర్ణక్రియ, శ్వాసక్రియ మెరుగుపడి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. జీవనశైలి కారణంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను అధిగమించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతిరోజు యోగాభ్యాసం చేయించి వారి మేధాశక్తి పెంపొందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనస్సు, శరీరం, ఆత్మను ఏకం చేసే మహోన్నత సాధనమని అన్నారు. క్రమం తప్పకుండా యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలను అధిగమించి ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. విద్యార్థులు యోగను అలవాటు చేసుకుంటే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో మరింత రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ అందరితో వివిధ యోగాసనాలు చేయించారు. అనంతరం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఈఈ మధుకర్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, ఏటిడీవో అశోక్ కుమార్, ఏసీఎంఓ రమేష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఐటీడీఏ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

## జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 21(మీడియా టుడే):** జిల్లా ఎన్‌సీసీ యూనిట్, జిల్లా యువజన, క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాల్వంచ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది యువత, క్రీడాకారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన ప్రక్రియలను నిర్వహించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పాల్గొన్న వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం. పరంధామరెడ్డి మాట్లాడుతూ, యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని పేర్కొన్నారు. ఎన్‌సీసీ జిల్లా కో-ఆర్డినేటర్, టీటీడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని అన్నారు. యోగాను క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్‌సీసీ 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఎస్.కె. భద్రా మాట్లాడుతూ, యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ, డీఏవీ నవభారత్, ఓబీపీఎస్, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్, సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కేటీపీఎస్, ఏడీఈ, ఎన్‌సీసీ అధికారులు, వైద్య నిపుణులు, క్రీడా కోచ్‌లు కళ్యాణ్, డేనియల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ జూనియర్ మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతంజలి యోగ శిక్షకురాలు శ్రీమతి పతంజలి మనోరంజని విద్యార్థులకు యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అనంతరం సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ యోగాసనాలను విద్యార్థులతో చేయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ యోగా శిక్షకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ ధ్యానం (మెడిటేషన్) వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, విద్యార్థుల ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, యోగను ప్రపంచానికి భారతదేశమే అందించిందని, దాని విశిష్టతను గుర్తించిన ప్రపంచ దేశాలు నేడు యోగను విస్తృతంగా ఆదరిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ అధ్యాయ కన్వీనర్ తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పతంజలి మహర్షి అందించిన యోగ, పాణిని రచించిన వ్యాకరణ శాస్త్రం, ఆయుర్వేదం వంటి భారతీయ జ్ఞాన సంపదల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ సీనియర్ నాయకులు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గౌరీ, శ్వేత, పతంజలి యోగ సభ్యులు శశిరేఖ, శారద, ప్రమోద, హారికతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. యోగాసనాలను విద్యార్థులతో చేయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ యోగా శిక్షకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ ధ్యానం (మెడిటేషన్) వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, విద్యార్థుల ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, యోగను ప్రపంచానికి భారతదేశమే అందించిందని, దాని విశిష్టతను గుర్తించిన ప్రపంచ దేశాలు నేడు యోగను విస్తృతంగా ఆదరిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ కన్వీనర్ తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పతంజలి మహర్షి అందించిన యోగ, పాణిని రచించిన వ్యాకరణ శాస్త్రం, ఆయుర్వేదం వంటి భారతీయ జ్ఞాన సంపదల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ సీనియర్ నాయకులు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గౌరీ, శ్వేత, పతంజలి యోగ సభ్యులు శశిరేఖ, శారద, ప్రమోద, హారికతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు..

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్‌కు నివాళి

**ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం.**

**పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**

తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల.ఆంజనేయులు పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులు పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపిస్తూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, నేడు దేశానికే ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా జీవించిన జయశంకర్ సార్ పోరాటం, జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, "మన నీళ్లు -- మన నిధులు -- మన ఉద్యోగాలు" అనే నినాదంతో ఉద్యమాన్ని బలోపేతం చేసిన ప్రముఖుల్లో జయశంకర్ సార్ ముందువరుసలో నిలిచారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారితోతో కలిసి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీది. క్రిష్ణ గౌడ్, కౌన్సిలర్ దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ.మల్లేశం, నాయకులు ఏనుగుల రాజు, ఇస్మాయిల్, సునీల్,బబ్లు, రవి,వేణు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో జెన్ జీ యువత ముందుండాలి

**సాంకేతికతతో పాటు లిసామాజిక బాధ్యత కూడా అవసరం: ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూన్ 21.**

భారతదేశ భవిష్యత్తు నేటి జెన్ జీ యువత చేతుల్లోనే ఉందని, సాంకేతికతను సామాజిక బాధ్యతతో ముడిపెట్టి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయిలో కాకుండా, ఉపాధి అవకాశాలు సృష్టించే నాయకత్వ స్థాయికి ఎదగాలని సూచించారు. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన 'నమో జెన్ జీ' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా యువతలో పెరుగుతున్న సాంకేతిక అవగాహన, ఆవిష్కరణల పట్ల ఆసక్తి దేశ భవిష్యత్తుకు శుభ సూచికమని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ధైర్యం, సరికొత్త ఆలోచనలు దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టగల శక్తిగా మారతాయని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా డిజిటల్ వైపు దూసుకెళ్తోందని, ఆ మార్పులో భారత యువత కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట్లు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, స్టార్టప్ సంస్కృతి, టెక్నాలజీ ఆధారిత వ్యాపారాల్లో యువత ముందుండటం అభినందనీయమన్నారు. చిన్న వయసులోనే పెట్టుబడులు, మ్యూచువల్ ఫండ్స్, ఫైనాన్షియల్ ప్లానింగ్‌పై యువత అవగాహన పెంపొందించుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని యువత సమర్థవంతంగా వినియోగిస్తోందని, అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ కూడా అవసరమని సూచించారు. సంపాదనతో పాటు పొదుపు, పెట్టుబడులపై అవగాహన పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. పోటీ ప్రపంచంలో యువత ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళనలు, మానసిక సమస్యలను అధిగమించేందుకు యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం నేటి తరానికి అత్యవసరమని అన్నారు. మానసికంగా దృఢంగా ఉన్న యువతే విద్య, ఉపాధి, వ్యాపారం, క్రీడలు తదితర రంగాల్లో అద్భుత విజయాలు సాధించగలదని స్పష్టం చేశారు. 'ఫిట్ ఇండియా', 'ఖేలో ఇండియా' కార్యక్రమాల స్ఫూర్తితో యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంత యువతలోనూ అపార ప్రతిభ దాగి ఉందని, సరైన అవకాశాలు కల్పిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ న్యూస్, సోషల్ మీడియా దుష్ప్రచారాల పట్ల యువత ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నిర్ధారణ లేని సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సాంకేతికతను సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా సామాజిక చైతన్యం, దేశభక్తి, సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చాలని కోరారు. యువత ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. విద్యతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చదువు పూర్తయిన వెంటనే ఉపాధి లేదా ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని సూచించారు. సనాతన భారతీయ విలువలను ఆధునిక సాంకేతికతతో ముడిపెట్టి ప్రపంచానికి చాటిచెప్పే సత్తా జెన్ జీ యువతలో ఉందని కొనియాడారు. మన మూలాలను మరువకుండా ప్రపంచ స్థాయిలో ఎదగాలని యువతకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ, హరిత జీవనశైలిని అలవర్చుకోవడంలో యువత ముందుండాలని, ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాలు, వార్డులు, మున్సిపాలిటీల అభివృద్ధి పనుల్లో యువత భాగస్వామ్యం పెరగాలని, ప్రజా సమస్యలపై గళమెత్తడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అన్నారు. జెన్ జీ యువత కేవలం ఓటర్లుగానే కాకుండా రేపటి పాలకులుగా, విధాన నిర్ణేతలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని వికసిత్ భారత్ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. "కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి" అనే డా. అబ్దుల్ కలాం ఆశయాలను గుండెల్లో నింపుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్‌పాండే, బీజేవైఎం రాష్ట్ర ట్రెజరర్ నరేన్ దేశ్‌పాండే, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు సిబ్బందికి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పతంజలి మహిళ యోగ సమితికి చెందిన యోగా శిక్షకురాలు శ్రీమతి మనోరంజని హాజరై వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ హాజరై 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం. శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే గొప్ప సాధన యోగ. ప్రతిరోజూ కొద్దిసేపు యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరం" అని అన్నారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడి, అలసటను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ నిత్యజీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యోగా శిక్షణ అందించిన పతంజలి మహిళ యోగ సమితి ప్రతినిధి శ్రీమతి మనోరంజని గారికి అదనపు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సిఐ లు కృష్ణ మూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, రామ కృష్ణ, ఎసై లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.

## అమీన్‌పూర్ గ్రీన్ మెడోస్ కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం: ఘనంగా సన్మానించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

**అమీన్‌పూర్ ప్రతినిధి , మీడియా టుడే, జూన్ 21 :**



అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులు నందారం నరసింహ గౌడ్ ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన నూతన కమిటీ సభ్యులను అభినందించి, వారి బాధ్యతలను స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కమిటీ ప్రతినిధులు, తమ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వివరిస్తూ నందారం నరసింహ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన నరసింహ గౌడ్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు."కాలనీ సంక్షేమం కోసం కమిటీ సభ్యులు ఐక్యంగా పనిచేయాలి. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకమండలి ముందుకు సాగాలి. గ్రీన్ మెడోస్ కాలనీలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తాను. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిద్దాం .సర్పంచ్ దూలం మమత సతీష్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడేజూన్ 21:**



పూర్వీకుల నుంచి కొనసాగుతూ వస్తున్న కుల సంప్రదాయాలను గౌరవిస్తూ మన సంస్కృతిని కొనసాగించుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజు మండల కేంద్రంలో యాదవ కుల సంఘం పెద్ద గొల్ల కోట బిక్షమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాదవ పురాణం కాటమ రాజు బొమ్మల కథ, గంగ బోనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కథ లు , పురాణాలు , ఆచార వ్యవహారాలు ప్రజలను భక్తి మార్గం లో పయనించింది కృషి చేస్తాయని అన్నారు. బొమ్మ ల కథను ప్రదర్శించిన మందుచల కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 21:**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో యువత,నిరుద్యోగులు స్వయంఉపాధి రంగాల్లో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 9 వ వార్డుకు చెందిన బోడిగే భాను గౌడ్ స్టార్ ఈవెంట్ డీజే ను మరియు భువనగిరి శివ గౌడ్ మెకానిక్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి జీవనోపాధి కల్పించిన వారవుతారన్నారు,అనంతరం అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,యువత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరులో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**హాజరైన వందలాది మంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు**

**రెండు గంటల పాటు నిర్విరామంగా యోగా విన్యాసాలు.**

**యోగా విశిష్టతను తెలిపేలా యోగా భంగిమలు.**

**యోగా దినచర్యలో భాగం కావాలి**

**ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా సువర్ణ అవకాశం**

**పటాన్ చెరు లో ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు**

**ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం..**

**సమాజం నుండి డ్రగ్స్ ను వెలివేయాలి..**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 21 :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వందలాది మందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ.. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో.. గత రెండు సంవత్సరాల నుండి మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు. విద్యార్థి దశ నుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ కల్చర్ ఎక్కువగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్..**

తొలిమలి దశ తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించడంతోపాటు.. ప్రత్యేక తెలంగాణ సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐశ్వర్య నృత్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన అందర్నీ అలరించింది. అనంతరం వివిధ క్రీడ అంశాల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభగల పరిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు సిఐ వినాయక్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పతంజలి యోగాసమితి రాష్ట్ర అధ్యక్షులు పస్పురి శివుడు, నర్సింలు, సంజీవ రెడ్డి, మురళి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, పరమేష్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, యోగా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రసిద్ధ ఆడెల్లి మహా పోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయింది.

**నిర్మల్ జిల్లా : సారంగాపూర్ యబఅవ 21 : 2026**




నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం సుప్రసిద్ధ ఆడెల్లి మహా పోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. అమ్మవారీ దర్శనానికి ఉదయం నుండే భక్తులు క్యూలైన్ లో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కోనేటిలో స్నానం ఆచరించి అమ్మవారికి భక్తితో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని ఆలయ అధికారులు తెలిపారు

# యోగా మన పూర్వీకుల దైనందిన జీవితంలో భాగం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:** యోగా మన పూర్వీకుల దైనందిన జీవితంలో కీలక భాగమై ఉండగా, నేడు అదే యోగాను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు అనుసరిస్తున్నాయని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరం లోని పిల్లల మర్రిలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయన మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి చెందిన యోగా సంప్రదాయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి లో ఆమోదించిన తీర్మానం కీలకమని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన యోగా తీర్మానానికి 193 దేశాల్లో 177 దేశాలు మద్దతు ఇవ్వడం యోగాకు ఉన్న విశ్వవ్యాప్త ప్రాధాన్యతను తెలియజేస్తుందని చెప్పారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు కూడా పరిశోధనల ద్వారా నిరూపించారని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యత, ఒత్తిడి తగ్గింపు, జీవనశైలి మెరుగుదలలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనేక రకాల వ్యాధులను నియంత్రించడంలో యోగా ఉపయుక్తమని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడించాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యత పెరిగినప్పటికీ, మనం దానిని ప్రతిరోజూ ఆచరించడంలో కొంత వెనుకబడుతున్నామని అభిప్రాయపడ్డారు. బిజీ జీవితంలో కనీసం రోజుకు 30 నుంచి 40 నిమిషాలు యోగా, ప్రాణాయామం లేదా ధ్యానం కోసం కేటాయిస్తే శరీరానికి, మనసుకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేక కారణం ఉందని, ఈ రోజు ఉత్తర గోళార్ధంలో సంవత్సరంలో అత్యంత పెద్ద రోజు కావడం వల్ల దీనికి ప్రాధాన్యం ఉన్నదని తెలిపారు. ఈ ఆలోచనను భారత ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక సంస్థలు, గురువులు యోగా జ్ఞానాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ సమాజానికి అందిస్తున్నారని చెప్పారు. మన పూర్వీకులు అందించిన ఈ అమూల్యమైన సంపదను కాపాడుకుంటూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఎం.పి. డి. కె అరుణ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొనడానికి,ఏకాగ్రత పెంపొందించేందుకు,సమతుల ఆరోగ్యం కు యోగా దోహద పడుతుందని అన్నారు.యోగా ను ప్రధాన మంత్రి ఐక్య రాజ్య సమితి ద్వారా ప్రపంచ దేశాల్లో జూన్ 21 ప్రపంచ యోగా డే గా ప్రకటించి నిర్వహించడం వలన యోగా విశ్వ వ్యాప్తం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎం.పి.డి. కె అరుణ ల యోగా చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు మేఘ్యా నాయక్, రమేష్ రెడ్డి, ప్రశాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి,డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజులు రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె శ్రీనివాసులు,జిల్లా యువజన క్రీడల అధికారి రాజ శేఖర్ రెడ్డి,ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎం.చంద్ర శేఖర్,డిస్ట్రిక్ ప్రోగ్రామ్ మేనేజర్ డా . సురేష్ నాయక్,సీనియర్ మెడికల్ ఆఫీసర్ లు డా ఆది శేషయ్య,డా. రూత్,డా రాజేందర్,వివిధ పాఠశాలల విద్యార్థులు, సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ ప్రతిమా సింగ్

**ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్**

**మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసే ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం.**

**భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ**

**వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన. చేయాలి**

**యోగా గురువు రవి అధికారులతో ఆసనాలు చేయించారు**

**కలెక్టర్ ప్రతిమాసింగ్ యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**

ఆదివారం మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం ప్రాంగణంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భూక్య జ్ఞానేశ్వర్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ , ఆయుష్ విభాగం మోహన్ రెడ్డి , జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,విశిష్ట యోగ గురువు ఆకుల రవి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కలెక్టర్ ప్రతిమాసింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు."ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో,జిల్లా కలెక్టర్ , ప్రతి మాసింగ్ ఇన్చార్జి.అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ , మెదక్ ఆర్డీవో రమాదేవి లు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందనిఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్ తో ముందుకు సాగాలన్నారు మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసే ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం. అన్నారు భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ అని పిలుపునిచ్చారు. "యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు… శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ" అని పేర్కొన్నారు.అనంతరం యోగాలో పాల్గొన్నఆయుష్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు , క్రీడాకారులు క్రీడాభిమానులతో కలెక్టర్ ఫోటో సెషన్ లో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, విశిష్ట యోగ ఇన్స్ట్రక్టర్ దేవేందర్ రెడ్డి , పిడి ఆనందం , నరసింహులు , కొండల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు , వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళాలు, స్వచ్ఛంద సంస్థలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి బీఆర్ఎస్ నాయకుడు చిట్టిమిల్ల నాగరాజు



**మెదక్ జిల్లా మాసాయిపేట, జూన్ 21 మీడియా టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా పంపిణీ యాప్‌ను వెంటనే రద్దు చేసి, రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా యూరియా ఎరువులను సరఫరా చేయాలని మాసాయిపేట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు చిట్టిమిల్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మాసాయిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ రైతులకు మేలు చేయాల్సింది పోయి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు యాప్‌లో అందుబాటులో ఉంచిన యూరియా ఎరువుల బస్తాలు కొద్ది నిమిషాల్లోనే పూర్తవుతున్నాయని, దీంతో రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ప్రస్తుతం వర్షాకాలం సాగు పనులు ఊపందుకున్న నేపథ్యంలో రైతులకు యూరియా అత్యవసరంగా అవసరమవుతోందని, కానీ యాప్ కారణంగా రైతులు ఎరువులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఇంటర్నెట్ సౌకర్యం సరిగా అందుబాటులో లేకపోవడం వల్ల యాప్ వినియోగం మరింత కష్టంగా మారిందన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు యూరియా ఎరువులు అందించేవారని ఆయన తెలిపారు. అప్పట్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరఫరా వ్యవస్థను నిర్వహించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.ఇప్పటికే ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు యూరియా కొనుగోలులో కూడా అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి యూరియా యాప్‌ను రద్దు చేసి, పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా ఎరువుల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యూరియా పంపిణీ విధానాన్ని పునఃసమీక్షించి, రైతులకు సులభంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎస్సీ బుద్ధిష్ట్ వివరాలు చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

## - బుద్ధ విహార్ వద్ద విలేకర్ సమావేశం లో మాట్లాడిన ఘుడ్వాలే ప్రభాకర్

**భైంసా జూన్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024లో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించింది. ఈ సర్వే ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సంబంధిత వివరాలు సేకరించింది.ఇంటింటికీ వెళ్లి 242 కులాలను గుర్తించి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసింది.బీసీ 134 కులాలు,ఎస్సీ 59 కులాలు,ఎస్టీ 32 కులాలు,ఓసీ18 కులాలు జనాభా వివరాల అధికారికంగా విడుదల చేసిన విషయం తెలిసిందే.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బౌద్ధుల(బుద్ధిస్టులు)ఎంత మంది ఉన్నారు అనేదే వివరాలు అధికారికంగా ప్రకటించలేదని ఉత్తర తెలంగాణ రాష్ట్ర భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు ఘుడ్వాలే ప్రభాకర్ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివారం భైంసా పట్టణం బుద్ధ విహార్ వద్ద మీడియా సమావేశం ఏర్పాటు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ బౌద్ధుల(బుద్ధిస్టులు) వివరాలు దాచిపెట్టి ఎస్సీ బౌద్ధుల(బుద్ధిస్టులు)ప్రజలకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో అన్యాయం జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ బౌద్ధుల(బుద్ధిస్టులు వివరాలు అధికారికంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఎస్సీ బౌద్ధుల(బుద్ధిస్టులు) వివరాలు అధికారికంగా బయటకు పెట్టుకుంటే మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ రాష్ట్ర సమత సైనిక్ దళ్ ఉపాధ్యక్షుడు నారాయణ వాగ్మారే, బుద్ధ అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు న్యాయవాది దేవిదాస్ హస్డే. ట్రెజరర్ రాజారాం దాసరి. భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ శాఖ ట్రెజరీ రాంచందర్ జంగ్మే. నారాయణ జంగ్మే. జైపాల్ కస్తూరే.పాల్గొన్నారు.



# యోగాతో శరీరానికి శక్తి - మనసుకు ప్రశాంతత

## -జిల్లా జడ్జి ఎస్ శివకుమార్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,జూన్ 21 :**
యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక ప్రశాంతతను పెంపొందించి జీవితంలో సమతుల్యతను సాధించడానికి సహాయపడుతుందని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని , కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవన సముదాయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జిల్లా జడ్జి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం



చేసుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులుగా న్యాయవాది మారోజు రామకృష్ణ చారి వ్యవహరించగా, న్యాయ మూర్తులు ఎన్. సంతోష్ కుమార్ , ఏ. నీరజ, సి. పావని, చిరాగ్ మెహతా , బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బి శివ కుమార్, బి గీత రాణి, యస్ దేవా కిషన్, బి స్వామి, బి శ్రీకాంత్, అనురాధ, సీనియర్ న్యాయవాదులు డి మల్లయ్య, పి ప్రభాకర్ రావు, జి స్వరాజ్ బాబు, పి రాజన్న, ఇ రాజ రెడ్డి, వేణు గోపాల్, జూనియర్, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం.వి.ఎస్ కళాశాలలో నీట్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం ను సందర్శించిన డి. ఎం హెచ్.ఓ



**మహబూబ్ నగర్ మీడియా టుడే ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోఎం.వి.ఎస్ కళాశాల నీట్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ శ్రీనివాసులు సందర్శించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారుఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన నీట్ రీ ఎగ్జామినేషన్ జరిగే 13 పరీక్షా కేంద్రాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిచే ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ పల్లిలో "ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పరిశీలించి ఆరోగ్య సమస్యలు వచ్చిన వారికీ ప్రథమ చికిత్స అందించి ఎగ్జామినేషన్ ను నిరంతరాయముగా రాసే విధంగా కృషి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# ఎస్ ఆర్ ఆర్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**భైంసా జూన్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ ఆర్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలతో చికిత్సలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రక్త పరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, ఈసీజీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# శాతవాహనలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ఆరోగ్యకరమైన మేధస్సు కొరకు యోగ అవసరం - ఆచార్య సతీష్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 21 :**




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఈ సంవత్సరపు అధికారిక ఇతివృత్తం "యోగా ఫర్ హెల్దీ ఏజింగ్" (వృద్ధాప్యంలో ఆరోగ్యం కోసం యోగా) ను నిర్వహించారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే శారీరక నొప్పులు, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి, చురుకైన జీవనాన్ని గడపడానికి యోగా ఎంతోఅవసరమని విశ్వవిద్యాలయ ఉద్యోగులు ఆరోగ్యాన్ని సక్రమంగా ఉంచుకోవడంకొరకు యోగాను తమ జీవితంలో బాగం చేసుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు ముఖ్యంగా చురుకైన జ్ఞాపకశక్తి, శరీర అభివృద్ధి, ఆరోగ్యకరమైన జీవనం కొరకు యోగాసనాలను సాధన చేయాలని తెలియజేశారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగాను అందించినదే మన దేశమని యోగాతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని దైనందిన జీవితంలో యోగ ఎంతో అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో యోగా చార్య సంపత్ కుమార్ శిక్షకులుగా ధృతి పాల్గొని యోగాబ్యాసాలైన ప్రాణాయామం, వృక్షాసనం భద్రాసనం, సింహాసన, భుజంగాసన, సర్వాంగాసన మొదలైన ఆసనాలు చేస్తూ వీటివల్ల జీవితంలో యవ్వనంగా, ఉల్లాసంగా ఉండవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం విశ్వవిద్యాలయ సైన్స్ ఆర్ట్స్ కామర్స్ యూనిట్ల ప్రోగ్రాం అధికారులు డా.విజయకుమార్, డా.ప్రదీప్ రాజ్, డా.తిరుపతి అధ్యాపకులు సావిత్రి, పిడి విజయకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సాగర్,సిబ్బంది, బోధ నేతర ఉద్యోగులు, విద్యార్థులతో పాటు పరిశోధకవిద్యార్థులు పాల్గొని యోగాసనాలు అభ్యాసం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ భూమయ్యాను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజ నర్సింహ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



మెదక్ జిల్లా,అల్లాదుర్గం మండల వార్త దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఝఔజీ) మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కే. భూమయ్య గత కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైద్రాబాద్ లోని బోయిన్ పల్లిలో హెకా రిహబ్ హాస్పిటల్ లో చేరారు. ఈసమాచారం తెలుసుకున్న రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ్ ఆదివారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని భూమయ్యను పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.ప్రతిరోజు నివేదిక ఇవ్వాలన్నారు.ధైర్యం కోల్పోవద్దని అన్నివిధాలుగా తాను అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు.ఆయన వెంట మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజె అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి,ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పరామర్శించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




**జూన్ 21, 2026-నిర్మల్ మీడియా టుడే**
**యబఅవ 21 : 2026**

నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ యోగ వేడుకలలో భాగంగా యోగా శిక్షకులు, ప్రతి యోగాసనం యొక్క ఉపయోగం తెలుపుతూ కార్యక్రమానికి హాజరైన వారితో వివిధ రకాల యోగాసనాలు వేయించారు. నేడు ప్రపంచం మొత్తం యోగాను ఆచరిస్తుందని, ప్రజలంతా నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ సాధనతో ఎన్నో రకాల మొండి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. యోగాతో, శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ప్రతిరోజు కొద్ది సమయం యోగాకి కేటాయించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో డిఇఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణరావు, ఇతర అధికారులు, సిబ్బంది, శిక్షకులు, పట్టణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భం


వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ 21



అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి మందిరంలో బాలవికాస్ చిన్నారు యోగ విన్యాసాలు చేస్తూ కళ్ళుగా పండులా అందరిని ఆకట్టుకుంటూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి బోధనలు లవ్ వాల్ సర్ వాల్ అందరిని ప్రేమించు అందరిని సేవించు అనే నినాదంతో యోగ విన్యాసాలు నిర్వహించి అందరూ ఆరోగ్యంగా ఉండాలి యోగ మరియు సాధన ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రపంచ దేశాల్లోనే మొట్టమొదటి సారిగా శ్రీ సత్యసాయి సేవా సమితి వనపర్తి మందిరంలో బాలవికాస్ చిన్నారులు యోగ నిర్వహించినారు గురువులు చిరంజీవి మారం. ప్రసన్న, శ్రీమతి బండార. భాగ్యమ్మ, శ్రీమతి మారం విశాలమ్మ పాల్గొన్నారు

## ఫీజు కట్టు ప్యాకేజీ ముట్టు

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21



మెదక్ జిల్లా లో ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతున్న ప్రైవేటు విద్యా సంస్థలు. పాఠశాలలో ప్రారంభమైన మొదటి రోజు నుండి విద్యార్థుల తల్లిదండ్రులను ముందు మీరు పిల్లలకు కావలసిన పాఠ్యపుస్తకాలను మరియు యూనిఫామ్ లాంటి తదితర పుస్తకాలను ఆయా విద్యాసంస్థల నుండి తీసుకోవాలని ఒత్తిడి తెస్తారు. ఇలాంటి ప్యాకేజ్ తీసుకోవడానికి ముందుగానే మొదటి విడత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది ఒకవేళ చెల్లించని పరిస్థితులు వేల రూపాయలు పెట్టి ప్యాకేజ్ కొందామనుకున్న ప్యాకేజీలు ఇవ్వరు. అంతే కాదు ఈ ప్యాకేజ్ బయట ఎక్కడ తీసుకున్న దానిని పాఠశాలలోకి అనుమతించరు. ఇప్పటికే జిల్లాలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ లకు ప్రైవేటు పాఠశాలలలో పుస్తకాలు అమ్మకూడదని డీఈఓ ఆదేశాలను జారీ చేయడం జరిగింది. కానీ వీటిని బేఖాతరు చేస్తున్న పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఎంఈఓ లు చోద్యం చూస్తున్నారు. మధ్యతరగతి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు నపాఠశాలలో చదివిస్తున్నందుకు సంతోషపడాలో బాధపడాలో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు.

## మహిళా నిత్య యోగ సాధన ఏర్పాటు చేసి 19 సంవత్సరాలు పూర్తి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 21)




వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలో పనిచేసే మహిళలు అందరు కలిసి గత 19 సంవత్సరాల క్రితం ఒక గ్రూపుగా ఏర్పడి మహిళా నిత్య యోగ కేంద్రం ఏర్పాటు చేశారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనేదానికి ఈ మహిళలు నిదర్శనమని చెప్పవచ్చు. కార్యాలయాల్లో పూర్తి బాధ్యత నిర్వహిస్తూ నిత్యము కుటుంబంలోని సభ్యులతో కలిసిమెలిసి బాధ్యతలు నిర్వహిస్తూ యోగ సాధన నిమిత్తం కొద్ది సమయాన్ని కేటాయించుకొని గత 19 సంవత్సరాలుగా యోగా సాధన లో పాల్గొంటూ కుటుంబ ఒత్తిడి ఉద్యోగ ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం సూర్య నమస్కారం తో యువ సాధన ప్రారంభించిన రోజు ఉద్యోగంలో కుటుంబంలో ఒత్తిడి లేకుండా నిత్యము ప్రశాంతమైన వాతావరణంలో జీవితాన్ని గడుపుతున్నామన్నారు. యోగ సాధన చేయడం వల్ల ఆయురారోగ్యాలతో పాటు జీవన విధానం ఎంతో సంతోషంగా కొనసాగిస్తున్నామన్నారు. కమిటీ ఆధ్వర్యంలో దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ అగ్నిహోత్రము సాంస్కృతిక కార్యక్రమాలు విహారయాత్ర చేపట్టి వివిధ ప్రజా సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నామన్నారు

## బ్యాంక్ మేనేజర్, రాజకీయ నాయకుల పేర్లు వినిపించడంతో భూవివాదం హాట్‌టాపిక్‌గా మారిన జగదేవ్‌పూర్

**దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్**

**భూవివాదంతో వేడెక్కిన రైతుల ఆగ్రహం..!**



జగదేవ్ పూర్ :జూన్21,(మీడియా టుడే)

చట్టాన్ని గౌరవించాల్సిన ఉన్నత పదవుల్లో ఉన్నవారే సామాన్య మహిళా రైతుపై, సమాజానికి అద్దం పట్టే జర్నలిస్టుపై దౌర్జన్యానికి దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన బోల్లు యాదవ్వ అనే మహిళా రైతుపై జరిగిన ఈ అన్యాయం పల్లెల్లో సామాన్యుల రక్షణను ప్రశ్నిస్తోంది.బాధిత మహిళా రైతు తెలిపిన వివరాల ప్రకారం.. వట్టిపల్లి గ్రామానికి చెందిన బోల్లు యాదవ్వకు మునిగడప రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 74 లో 2 ఎకరాల 30 గుంటల భూమి ఉంది. ఈ భూమిని ఆమె గత 40 ఏళ్లుగా నమ్ముకుని, సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అయితే, ఆమె భూమి పక్కనే పొలం ఉన్న వట్టిపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ, అధికార బలంతో ఆమెపై దౌర్జన్యానికి దిగారు. వృత్తిరీత్యా డీసీసీబి (ణజజదీ) బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న కుడిక్యాల నాగభూషణం, ఆయన సోదరులైన బీజేపీ జిల్లా నాయకుడు కుడిక్యాల రాములు, తమ్ముడు పాండు కలిసి మహిళా రైతు కు భూమికి సంబంధించిన పాస్ బుక్ ,భూ రికార్డు అన్నీ ఉన్న భూమిలోకి అక్రమంగా చొరబడ్డారు.బాధిత మహిళా రైతు మొదటిసారి కందులు, అనంతరం రెండవ సారి వేసిన పత్తి పంట విత్తనాలను నిందితులు ట్రాక్టర్‌తో పలుమార్లు దున్నిస్తూ క్రూరంగా ధ్వంసం చేశారు. తాము ఎంతో కష్టపడి వేసిన పంటను నాశనం చేస్తుంటే.. ఇదేమని ప్రశ్నించినందుకు మహిళా రైతు కుమారుడు, స్థానిక జర్నలిస్ట్ అయిన సత్యనారాయణపై నిందితులు దుర్భాషలాడుతూ, భౌతిక దాడికి దిగి గాయపరిచారు. నిందితులు మరియు వారి మనుషుల వల్ల తమ ప్రాణాలకు ముప్పు ఉందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.

**చట్టాన్ని రక్షించాల్సిన వారే దౌర్జన్యం చేస్తే ఎలా?**

బ్యాంక్ మేనేజర్, జిల్లా స్థాయి రాజకీయ నాయకుడి పేర్లు ఈ భూవివాదం మరియు దాడి ఘటనలో వినిపించడంతో స్థానిక రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. "చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ఉన్న ఉన్నత ఉద్యోగులు, రాజకీయ నాయకులే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడితే, ఇక సామాన్య పేద రైతుల పరిస్థితి ఏమిటి?" అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.రంగంలోకి దిగిన పోలీసులు -- ఎస్ ఐ కృష్ణ రెడ్డి హెచ్చరిక:ఈ ఘోరంపై బాధిత మహిళా రైతు జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ ఐ కృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించి, దౌర్జన్యం చేసిన వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. పచ్చని పల్లెల్లో రౌడీయిజం, దౌర్జన్యాలు నడిపిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా బెదిరింపులు జరిగినా తక్షణమే 'డయల్ 100' కు ఫోన్ చేయాలని, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని సూచించారు. తమకు న్యాయం చేసేందుకు తక్షణమే స్పందించిన జగదేవ్‌పూర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డికి, పోలీస్ సిబ్బందికి బాధిత మహిళా రైతు మరియు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అవినీతి మీద తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ పోరాటం

**నిజాలను దాచేందుకు అధికార దుర్వినియోగం: హెచ్‌సీఏ అక్రమాలపై టీసీఏ వీధి పోరాటం**

**అవినీతి బండారం బయటపడుతుందనే భయంతో హాల్ మూసేశారు... కానీ నిజాన్ని మూయలేకపోయారు!**

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి**



బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే , జూన్ 21:

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సికింద్రాబాద్‌లోని తాజ్ ట్రైస్టార్ హోటల్‌లో టీసీఏ ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని అధికార యంత్రాంగం ఒత్తిళ్లతో అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. హోటల్ యాజమాన్యాన్ని బెదిరించి సమావేశానికి అనుమతి నిరాకరింపజేశారని, అయితే నిజాన్ని ఆపలేకపోయారని పేర్కొన్నారు. దీంతో టీసీఏ నాయకులు చల్లా రామ్, గోపాల్ శర్మ, కపిలవాయి రవీందర్, ఝాన్సీ, వరుణ్ రెడ్డి, నవరసన్, పరశురామ్ తదితరులతో కలిసి హోటల్ బయట రోడ్డుపైనే మీడియా సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడం సిగ్గుచేటని, నిన్న మంత్రి వివేక్ హడావుడిగా నిర్వహించిన ప్రెస్ మీట్ కూడా వారి భయాన్ని బహిర్గతం చేసిందని గురువారెడ్డి వ్యాఖ్యానించారు.మంత్రి వివేక్ "అసలు టీసీఏ ఎక్కడుంది?" అని ప్రశ్నించడం ఆయన అవగాహన లేమికి నిదర్శనమని గురువారెడ్డి మండిపడ్డారు. వివేక్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న 2018లోనే, అలాగే 2021లోనూ టీసీఏతో కలిసి పనిచేయాలని బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత 15 ఏళ్లలో హెచ్‌సీఏలో దాదాపు రూ.600 కోట్ల ఆర్థిక అక్రమాలు జరిగాయని టీసీఏ ఇప్పటికే సీఐడీకి ఫిర్యాదు చేసిందని తెలిపారు. 2004 నుంచి 2026 వరకు హెచ్‌సీఏపై వివేక్ కుటుంబ ప్రభావమే అధికంగా ఉందని, ఆయన సోదరుడు వినోద్ మూడుసార్లు అధ్యక్షుడిగా, వివేక్ ఒకసారి కీలక పదవిలో ఉన్న సమయంలోనే ఈ భారీ దోపిడీ జరిగిందని ఆరోపించారు. అంతేకాకుండా మంత్రి కుటుంబానికి చెందిన 'విశాఖ' సంస్థకు హెచ్‌సీఏ నిధుల నుంచి రూ.69 కోట్లు అక్రమంగా మళ్లించే ప్రయత్నంపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న టీజీ20 లీగ్‌పై గురువారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ లీగ్‌కు బీసీసీఐ అనుమతి ఉందని చెబుతున్న హెచ్‌సీఏ ఇప్పటివరకు ఒక్క అధికారిక అనుమతి పత్రం కూడా ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను, ఆటగాళ్లను మోసం చేస్తూ నడుస్తున్న ఈ లీగ్ పూర్తిగా అనుమతిలేని టోర్నమెంట్ అని పేర్కొన్నారు. ఈ లీగ్‌లో ఒక్క బంతి పడినా క్రికెట్ నిబంధనలలోని రూల్--31ను అమలు చేయాలని టీసీఏ పోరాడుతుందని హెచ్చరించారు. ఆ నిబంధనల ప్రకారం పాల్గొనే ఆటగాళ్లు, నిర్వాహకులు, అధికారులపై జీవితకాల నిషేధం విధించే అవకాశం ఉందని, హెచ్‌సీఏ గుర్తింపు కూడా రద్దయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని స్పష్టం చేశారు. టీసీఏ ఫిర్యాదులపై తెలంగాణ లోకాయుక్త ఇప్పటికే సీఐడీకి నిర్దిష్ట గడువులో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ జిల్లాల పేరుతో నిర్వహిస్తున్న టీజీ20లో ఒక్క జిల్లా స్థాయి క్రికెటర్‌కూ సరైన ప్రాతినిధ్యం లేకపోవడం ఈ లీగ్ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని గురువారెడ్డి అన్నారు. తెలంగాణ క్రికెటర్ల భవిష్యత్తును తాకట్టు పెట్టి కొందరు వ్యక్తుల ప్రయోజనాల కోసం ఈ లీగ్ నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ లీగ్‌తో అనుబంధం కలిగిన ప్రముఖులు, పెట్టుబడిదారులు, సినీ నటులు భవిష్యత్తులో తీవ్రమైన న్యాయపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హెచ్‌సీఏ మాజీ కార్యదర్శి, సస్పెండెడ్ సభ్యుడు శేష్ నారాయణ్ కోసం ప్రత్యేకంగా 'స్పోక్స్‌పర్సన్' అనే లేని పదవిని సృష్టించారని ఆరోపిస్తూ, తెలంగాణ క్రికెటర్ల ప్రయోజనాలను దెబ్బతీసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. చివరగా, "హాల్‌లను మూసేయొచ్చు కానీ నిజాన్ని మూసేయలేరు. బెదిరింపులు, గ్యాగ్ ఆర్డర్లు, అధికార దుర్వినియోగం మమ్మల్ని ఆపలేవు. హెచ్‌సీఏలో జరిగిన రూ.600 కోట్ల అవినీతిని పూర్తిగా బయటపెట్టి తెలంగాణ క్రికెటర్లకు న్యాయం జరిగే వరకు టీసీఏ న్యాయపోరాటం, ప్రజా ఉద్యమం, రాష్ట్రవ్యాప్త ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుంది" అని గురువారెడ్డి స్పష్టం చేశారు.

## ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదు

**యోగతో ఆరోగ్యశీ ఆరోగ్యంతో అందమైన జీవితం - దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**




ములుగు జిల్లా జూన్ 21(మీడియా టుడే)

ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని, యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.ఆదివారం ములుగు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీ యోగా దినోత్సవం --2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ" అని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని తెలిపారు.గతంలో మన పూర్వీకులు ప్రత్యేకంగా వ్యాయామాలు చేయకపోయినా రోజువారీ జీవితంలో చేసే సహజమైన శారీరక శ్రమ, క్రమబద్ధమైన జీవనశైలి కారణంగా ఆరోగ్యంగా జీవించగలిగారని అన్నారు. కానీ ఆధునిక జీవన విధానంలో సాంకేతిక సౌకర్యాలు పెరగడం, ఇంటి పనులు తగ్గిపోవడం, ఎక్కువ సమయం ఒకే చోట కూర్చోవడం వంటి కారణాలతో శరీరానికి అవసరమైన సహజ కదలికలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ మార్పుల వల్లే నేటి సమాజంలో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ఆరోగ్యంతో పాటు విద్య కూడా ప్రతి మనిషి భవిష్యత్తును నిర్మించే ప్రధాన శక్తి అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం కొంత సమయాన్ని నడక, యోగ, ఇతర శారీరక వ్యాయామాలకు కేటాయించాలని సూచించారు. యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం ద్వారానే బలమైన రాష్ట్రం, సుసంపన్నమైన దేశం నిర్మాణం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది వేస్తుందన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ రోజువారీ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కొంత సమయాన్ని శారీరక వ్యాయామం లేదా యోగ కోసం కేటాయించాలన్నారు.క్రమశిక్షణ, శారీరక శ్రమ అలవాట్లు జీవితాంతం ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన వృద్ధాప్యాన్ని పొందాలంటే యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈఓ సిద్ధార్థ్ రెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ సంధ్య, డీఎస్పీ రవీందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కంజర్లలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు షాక్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన 50 మంది నాయకులు**

**కార్యకర్తలు - రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..- ప్రజాకంటక ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం**



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 21 :

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీలకు చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ ఊర్మిళ వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. 50 మంది కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం ప్రజలకు అర్థమైందని.. అతి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయకపోగా హైడ్రా పేరుతో విధ్వంసం సృష్టిస్తోందని విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో అధికార కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంతో తిరిగి రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన విజయ్ సింగ్, హనుమంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సాయి, నరేష్ ఈశ్వర్, రాజు, లోకనాథ్ సింగ్, కిరణ్, నబీ, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఇంద్రేశం మున్సిపల్ కౌన్సిలర్లు ఊర్మిళ వెంకట్ రెడ్డి అంతిరెడ్డి, దుర్గారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్, సీనియర్ నాయకులు రామచందర్, దుర్గేశ్, సాయికిరణ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యజంపన్న**

**వరి ధాన్యం కొనుగోలులో వైఫల్యం**

**రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**



ములుగు జిల్లా **గోవిందరావుపేట జూన్21(మీడియా టుడే)**

మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా ముంచుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు రైతుల వద్ద నుంచి వరి ధాన్యం ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయొద్దని చెబుతోందంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు.వేసంగి సీజన్‌లో వరి ధాన్యం విక్రయించేందుకు రైతులు మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం సీజన్లోనైనా రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఏడు రకాల విత్తనాలు పండిస్తేనే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం దారుణమని, ఎన్నికల ముందు ఈ నిబంధనలు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు.రైతు భరోసా పథకంలో రైతులకు అధిక మొత్తంలో ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి, ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే వానాకాలం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని జంపన్న హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,నరసింహ నాయక్ బీఆర్ఎస్ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి వెలిశాల స్వరూప, మాజీ ఎంపీటీసీ లకావత్ చందులాల్, బురెడ్డి మధు చల్వాయి ఉపసర్పంచ్ సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వస్త్ర మాజీ తాటికొండ శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు చందర్, దారావత్ పున్నం చెందర్,పార్టీ సీనియర్ నాయకులు రాజు, కోటగడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు వల్లాల గుల్యాల నర్సిరెడ్డి, లింగయ్య, ఉద్యమకారులు గజ్జి ఎలేందర్,,తోడుసు వెంకన్న, సరిత కుమార్ వార్డ్ నెంబర్, పాడియా మల్లేష్, భూక్య కళ్యాణ్ నాయక్, వంశీ, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నరు.

మీడియా టుడే
సోమవారం, జూన్ 22, 2026

## నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం చేసిన విఠల్ రెడ్డి

**కుబీర్ జూన్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



సోమేశ్వర్ గ్రామానికి చెందిన రాథోడ్ విజేష్ కుమారుడు ఆకాష్ నీట్ పరీక్ష 2272 ర్యాంకు రావడంతో ముథోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.విఠల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ రాథోడ్ అశోక్, రాథోడ్ శ్యామ్, జాదవ్ వసంత్, రాథోడ్ అరుణ్,జాదవ్ గజానాద్, రాథోడ్ రాజు మరియు తదితరులు ఉన్నారు.

## కీ.శే. కామ్రేడ్ వేముల మహేందర్ ఆశయాలను సాధిద్దాం : జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య

**మీడియా టుడే వలిగొండ జూన్ : 21**



సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వేముల మహేందర్ ఆశయాలను సాధిద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రోజు వలిగొండ మండల కేంద్రంలో వేముల మహేందర్ 5వ వర్ధంతి కార్యక్రమం పూల మాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా వలిగొండ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పనిచేసి వలిగొండ మండలంలో అనేక ప్రజా ఉద్యమాలలో ముందు బాగాన నిలిచిన వేముల మహేందర్ ను కోల్పోవడం సిపిఎం ప్రజా ఉద్యమాలకు అదే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా కెవిపిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా అనేక దళిత మరియు కూలీల సమస్యలపై ప్రజా సమస్యలపై పోరాడిన వేముల మహేందర్ ను కోల్పోవడం ఆ వర్గాల ప్రజలకు తీరని నష్టమని వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శివర్గ కూర శ్రీనివాస్, తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, నాయకులు నానాచర్ల రమేష్, కొండూరు సత్తయ్య శీలం ఇందిర, మారబోయిన నరసింహ,వేముల నాగరాజు, వరికుప్పల యాదయ్య, వేముల లక్ష్మయ్య, పాలకుంట్ల నరసింహ, దొడ్డి యాదగిరి, ఈర్ల రమేష్, ఇస్తారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ, న్యాయమూర్తులు

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 21 :**



భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత గొప్ప వరం యోగా అని, నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి మాట్లాడుతూ.. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిక్షణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శిక్షకుడు ఆడెపు రవీందర్ పర్యవేక్షణలో పలు ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జిల్లాలో నీట్ పరీక్షలు నిర్వహణ

**జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్**

**481 అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 423 పరీక్షలకు హాజరు**

**58 మంది అభ్యర్థులు వివిధ కారణాలతో గైర్హాజరు**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడించారు. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ ఆదివారం మెదక్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించగా పరీక్షా కేంద్రాన్ని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డీఎస్పీ ప్రసన్నకుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ , సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్ట ప్రణాళిక ద్వారా సమావేశాలు నిర్వహించుకుని వివిధ శాఖల అధికారులకు సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా వసతులు కల్పించినట్లు వెల్లడించారు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు అభ్యర్థులను ప్రవేశ ద్వారం వద్ద తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించడం జరిగిందన్నారు పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ యంత్రాంగం 163 బి.ఎన్.ఎస్ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి పటిష్ట భద్రత నడుమ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 481 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా కేవలం 421 మంది మాత్రమే పరీక్షకు హాజరైనట్టు వివరించారు వివిధ కారణాల వల్ల 58 మంది గైర్హాజర్ కావడం జరిగిందని అన్నారు. నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు చెప్పారు.

## కరీంనగర్ లో ఎలక్ట్రిక్ బస్సు దగ్ధం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 21 :**



కరీంనగర్ నుండి హైదరాబాద్ కు ప్రయాణికుల తో వెళ్తున్న కరీంనగర్ డిపో ఎలక్ట్రిక్ బస్సు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. వివరాల్లోకెళ్తే ఆదివారం ఉదయం కరీంనగర్ డిపో ఎలక్ట్రిక్ బస్సు 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్ బయలుదేరింది . అలుగునూర్ దాటి లోయర్ మానేరు డ్యామ్ పరిధి చేరగానే బస్సు షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగగా వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్ ప్రశాంత్ బ్యాటరీ భాగంలో మంటలు గమనించి బస్సును ఆపి, బస్సు లో ఉన్న అగ్నిమాపక యంత్రం తో మంటలను ఆర్పేందుకు ప్రాణాలకు తెగించి ప్రయత్నించాడు. మంటలు ఉధృతం కావడంతో ప్రయాణికులను దింపుతూ వెంటనే 100 నంబర్ కు ఫోన్ చేయమని స్థానికులను అప్రమత్తం చేశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దించడంతో అందరూ క్షేమంగా బయటపడ్డారు . అనంతరం దట్టమైన పొగ వ్యాపించి మంటలు చెలరేగి క్షణాల్లోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అంది వారు వచ్చేలోపే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది . ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో పెద్ద ప్రమాదం తప్పింది .

## రఘునాథపాలెం 218 సర్వే నెంబర్ల నిర్వాసితులకు న్యాయం చేయాలి

### బీఆర్ఎస్ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**

ఖమ్మం జిల్లా ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని 218 సర్వే నెంబర్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 625 మంది అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నాడు రవాణా, మౌలిక వసతులు పూర్తిగా అందుబాటులో లేకపోయినా, లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్టుగా బేస్‌మెంట్లు నిర్మించుకుని, కొందరు చిన్నపాటి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అనంతరం అమరావతి హైవే నిర్మాణం పేరుతో కొన్ని ప్లాట్లు రద్దు చేయగా, మరికొన్ని మోడల్ స్కూల్ కోసం కేటాయించారని పేర్కొన్నారు. అయితే ఎటువంటి అడ్డంకులు లేని మిగిలిన సుమారు 350 ప్లాట్లను కూడా స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగంగా గత పది రోజులుగా లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా బేస్‌మెంట్లు, నిర్మాణాలను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యను నిర్వాసితులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించి పార్టీ నాయకులను సంఘటన స్థలానికి పంపించారు. మాజీ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బృందం నిర్వాసితులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించింది. కూల్చివేతలతో శిథిలాలుగా మారిన నిర్మాణాలను చూసి నిర్వాసితులు భావోద్వేగానికి గురై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పగడాల నాగరాజు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మం నగరంలో 3000 వేల మందికి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించకపోతే, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో, అప్పటి ఎంపీగా ఉన్న ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సుమారు 625 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారని గుర్తు చేశారు. అఅధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, బోర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని ప్రోత్సహించారని, ప్రజలు కూడా తమకు చేతనైన మేరకు నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డున పడేస్తోందని విమర్శించారు. వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితుల సమస్య ఇంకా పరిష్కారం కాకముందే రఘునాథపాలెం 218 సర్వే నెంబర్లలో మరోసారి పేదల ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇళ్లు నిర్మించే ప్రభుత్వాలను, పట్టాలు ఇచ్చే ప్రభుత్వాలను చూసామని, కానీ పేదల ఇళ్లను కూల్చే ప్రభుత్వాన్ని ఇప్పుడు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో వేలాది మంది పేదలకు ఇంటి పట్టాలు అందించిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌దే నని పేర్కొంటూ, ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణం, మోడల్ స్కూల్ కోసం భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు, మిగిలిన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. అలాగే అందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై త్వరలో నిర్వాసితులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పేదల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, కందాల వీరేందర్, వాంకుడోత్ సురేష్, ఆరెంపల వీరభద్రం, సత్తార్ మియా, తీగల సతీష్ గౌడ్, పోలే రమేష్, పొంగు వెంకట్, మిర్యాల రమేష్, పిట్టల తిరుమల్ రమేష్, గుంటి రాజు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరసత సాధించడం సద్భావన ఉద్దేశం

**పౌర విధులను కాపాడటం - స్వదేశీ బావను పెంపొందించడం**

**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ జిల్లా సహా సంఘ్ చాలక్ ఎలగందుల సత్యనారాయణ**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 21**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జలపతి రెడ్డి ఫంక్షన్ హాల్ లో సామాజిక సద్భావన ఖండ సంయోజక్ అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సమరసత సదస్సు లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరి నగర్ జిల్లా సహ సంఘ్ చాలక్ ఎలగందుల సత్యనారాయణ పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలంలోని 10 గ్రామాల నుండి కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు అని హరికృష్ణ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో సామాజిక పరివర్తన రావాలి అంటే సామాజిక దృక్పథం గల కుల సంఘాల పెద్దలు ప్రజల దగ్గరికి వెళ్లి మార్పు తీసుకురావాలని కోరారు. సమాజంలోని ప్రజలందరూ పంచ పరివర్తనను పాటించే విధంగా అలవాటు చేయాలని పిలుపునిచ్చారు. కులాలకు అతీతంగా దేవాలయాల్లో అందరికీ ప్రవేశం ఉండే విధంగా చూడాలని కోరారు. రాబోయే రోజుల్లో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన బాధ్యత ఉందన్నారు. రాజ్యాంగ చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించ ాలని తెలిపారు. స్వదేశీ వస్తువులను ఉపయోగించడం వల్ల దేశం



యొక్క ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్, సహ కార్యవాహ కాసుపాక కిషన్, వ్యవస్థ ప్రముక్ బొల్లం ధనుంజయ్, బౌద్ధిక్ ప్రముక్ నాగ సముద్రాల బాలకృష్ణ, వివిధ గ్రామాల సామాజిక సద్భావన సభ్యులు బాలురాజు , రామచంద్రం , బాలనాగచారి , దుర్మట్ల రాజయ్య , కోమటి రెడ్డి శ్రీనివాస్, సామల అంజయ్య, దండి రాజేశం, కుర్ర బుజ్జయ్య పాల్గొన్నారు

## దేగాం ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**భైంసా జూన్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భైంసా మండలం దేగాం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని పాఠశాల యోగ ఉపాధ్యాయుడు మల్లేష్ సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. అనంతరం యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రాజేందర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతోఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాసర మండలం కేంద్రంలోని ఉన్న నాగభూషణ విద్యాలయంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని ఉపాధ్యాయులు మల్లేష్ వివరించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని ప్రధాన ఉపాధ్యాయుడు బాబురావు.వైస్ ప్రిన్సిపాల్ సులోచన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా ఉచిత థైరాయిడ్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 21 :**

ఫాదర్స్ డే సందర్భంగా వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎలగందల శ్రీనివాస్ మరియు అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137–ూ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ హార్మోన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడ్డాయి. కరీంనగర్‌లోని వాసుదేవ హాస్పిటల్‌లో ఉచిత థైరాయిడ్ పరీక్షలు నిర్వహించగా, ఇల్లంతకుంటలో కీర్తిశేషులు అల్లాడి ఆంజనేయ శర్మ జ్ఞాపకార్థం వారి స్వగృహంలో ప్రత్యేక ఉచిత థైరాయిడ్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. అదేవిధంగా రహీంఖాన్పేటలో నూతన అలయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం నిర్వహించి, దానిలో భాగంగా ఉచిత థైరాయిడ్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మూడు నెలల పాటు ఉచిత వైద్య సంప్రదింపులు అందించబడతాయని, అవసరమైన ఇతర పరీక్షలను ప్రత్యేక రాయితీ ధరలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ హాస్పిటల్‌లో 50 మంది, ఇల్లంతకుంటలో 70 మంది, రహీంఖాన్పేటలో 35 మంది రక్త నమూనాలు ఇచ్చి థైరాయిడ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందల శ్రీనివాస్, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ అశోక్, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ తేజ, డాక్టర్ సాయి ప్రీతమ్, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది, అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, కోల అన్నారెడ్డి, పుల్లల శ్యామ్, వీడీజీ–1 ప్రసాద్, సాగర్, పందుగ నాగరాజు, కుమారస్వామి, నాగేశ్వర్, వెంకటేశ్వర్లు, జోనల్ చైర్మన్ అల్లాడి ఆనంద్ కుమార్, ఆర్సీ మాటేటి శ్రీనివాస్, అలయన్స్ క్లబ్ ఆఫ్ రహీంఖాన్పేట సభ్యులు, గడ్డమీది శ్రీనివాస్, రాజేందర్, అశోక్, పర్శరాములు, అంతగిరి వినయ్ మరియు ఇతర అలయన్స్ క్లబ్ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్గత శక్తిని మేల్కొల్పే అమూల్య సాధనం యోగ : జిల్లా ఎస్పీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 21**

: అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే అమూల్య సాధనం యోగ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు . అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన యోగ దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని అన్నారు. భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు. వివిధ దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగా ను వినియోగంలోకి తీసుకొచ్చాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించల న్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవాలందించగలమన్నారు. నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని తెలిపారు. ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు యోగాభ్యాసానికి దైనందిన జీవితంలో కొంత సమయం కేటాయించాలని సూచించారు. అనంతరం యోగ గురువును వారి శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి మెమొంటోస్ అందజేశారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు,సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు,మొగిలి, నటేష్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఉపేందర్ ఛారి, రంజిత్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రావణ్ యాదవ్,శ్రీనివాస్, సాయి కిరణ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ కు నలుగురు విద్యార్థులు ఆలస్యం

**-తల్లిదండ్రులు ప్రాధేయపడ్డా అనుమతించని అధికారులు**

**-బంగారు గొలుసులు వేసుకొని రాగా వాటిని తీయించారు**

**-కొంతమంది విద్యార్థినుల పాదరక్షలు, వాటర్ బాటిల్లను అనుమతించలేదు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 21 :**

జిల్లా వ్యాప్తంగా ఎనిమిది సెంటర్లలో పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ అర్బన్ జిల్లా వ్యాప్తంగా నీట్ ప్రశాంతంగా ప్రారంభమైంది. నలుగురు విద్యార్థులు ఆలస్యం కావడంతో నగరంలోని గిరిరాజ్ కళాశాల లో ఏర్పాటుచేసిన నీట్ పరీక్ష కేంద్రానికి నలుగురు విద్యార్థులు ఆలస్యంగా వచ్చారు. ఒక విద్యార్థి బోధన్ నుంచి రావాల్సి ఉండగా మార్గమధ్యంలో కారు పాడవడంతో విద్యార్థి పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చారు. అయితే సమయం దాటిన కారణంగా అధికారులు పరీక్ష కేంద్రంలోకి విద్యార్థిని అనుమతించలేదు. అలాగే మరో ముగ్గురు విద్యార్థులు సైతం 1:30 లోపు పరీక్ష కేంద్రానికి రావాల్సి ఉండగా సమయానికి రాలేదు. ఈ నలుగురిని అధికారులు పరీక్షకు అనుమతించలేదుకఠిన నిబంధనల కారణంగా దేశవ్యాప్తంగా రెండోసారి జరుగుతున్న నీట్ కు అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అలాగే కఠిన నిబంధనలను అమలు చేశారు. దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధికారుల కాళ్ళ మీద పడి ప్రాధేయపడ్డప్పటికీ కేంద్రంలోకి వారిని అనుమతించలేదు. దీంతో విద్యార్థులు రోదిస్తూ తిరిగి వెళ్లిపోయారు. వాటర్ బాటిళ్ళు, బంగారు ఆభరణాలు కఠిన నిబంధనలు అమలులో ఉన్న కారణంగా విద్యార్థులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బంగారు గొలుసులు వేసుకొని రాగా వాటిని తీసేయించారు. అలాగే కొంతమంది విద్యార్థినుల చెప్పులు, వాటర్ బాటిళ్లను అనుమతించలేదు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 21, మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని నర్సంపేట పట్టణ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపల్లి రోడ్డులో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం జయశంకర్ సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా, ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఐదు దశాబ్దాలకు పైగా నిరంతర పోరాటం సాగించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు.తెలంగాణకు జరిగిన అన్యాయాలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకెళ్లి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపించిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.నర్సంపేట పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 21,మీడియా టుడే.**

నర్సంపేట మండలం ఏనుగల్ తండ,ఇప్పల్ తండలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన గిరిజనులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సాంప్రదాయ పండుగ అయిన శీతల భవాని ఉత్సవాలు నిర్వహించే ప్రదేశంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తులు, తండా పెద్దలు తమ అభిప్రాయాలను ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ప్రయత్నించారని అన్నారు. అయితే వారి సమస్యలను వినకుండా కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు.గిరిజనుల సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని శాంతియుత వాతావరణంలో జరగాలని అన్నారు. రాజకీయ విభేదాల పేరుతో గ్రామాల్లో ఉద్రిక్తతలు సృష్టించడం, ప్రజలను వర్గాలుగా విడదీయడం సమంజసం కాదని విమర్శించారు.దాడిలో గాయపడిన గిరిజనులపై కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని ప్రజాస్వామ్య, న్యాయపరమైన మార్గాలను అనుసరిస్తామని తెలిపారు. గిరిజనులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసుల సమక్షంలోనే గిరిజనులపై దాడులు జరగడం విచారకరమని, ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.దాడిలో గాయపడిన గిరిజన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తండా పెద్దలు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షాకు 86.55 శాతం మంది అభ్యర్థులు హాజరు

**నీట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిబంధనల అమలుపై నిశిత పరిశీలన**



**నిజామాబాదు జూన్21 (మీడియా టుడే ప్రతినిధి):**

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ నిజామాబాద్ జిల్లాలో ఆదివారం నీట్ పరీక్షను సాఫీగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి, నీట్ ఎగ్జామ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా అన్నది గమనించిన కలెక్టర్, వాటి ఫుటేజీల ఆధారంగా నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్, పేపర్ లీక్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద ఏర్పాటు చేసిన జామర్ లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల అడ్మిట్ కార్డు, ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎన్.టీ.ఏ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని, ఆన్సర్ షీట్స్, ఎగ్జామ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ కు చేరుకునే వరకు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, జిల్లాలో నీట్ పరీక్షకు 86.55 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 3459 మంది అభ్యర్థులకు గాను 2994 మంది పరీక్ష రాయగా, 465 మంది గైర్హాజరయ్యారని వివరించారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా నీట్ పరీక్షలు జరిగాయి. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. అన్ని కేంద్రాల వద్ద 164 (బీ.ఎన్.ఎస్) నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు.

# ఖరీఫ్ ధాన్యం ప్రతి గింజ కొనాల్సిందే

**కేంద్రాన్ని సాకుగా చూపితే వదిలేది లేదు- అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచుతాం.**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి-.**



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి జూన్ 21**

ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి పూర్తిగా చేతులెత్తివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు తెలంగాణ రైతాంగానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే తెలంగాణను స్తంభింపజేసి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఎన్నికల ముందు రైతుబంధు ఎకరాకు రూ.12 వేలుగా పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు, నేడు కేంద్రాన్ని సాకుగా చూపడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేసే దమ్ము లేకపోయినా, కొన్ని రకాల వరి ధాన్యాలనే పండించాలని సూచించడం రైతులకు నష్టం కలిగించే చర్య అని పేర్కొన్నారు. తక్కువ దిగుబడి వచ్చే రకాల వైపు రైతులను మళ్లించడం ద్వారా కొనుగోలు భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించి తన వైఖరిని మార్చుకోవాలని,లేకపోతే రైతుల నుంచి భారీ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతిరెడ్డి హెచ్చరించారు.

# అక్రమ ఇసుక దందాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులా..?

**బహిరంగ చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా?: బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొమరం సిద్దు**



**ములుగు జిల్లా బ్యూరో జూన్ 21,మీడియా టుడే.**

ములుగు జిల్లాలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా, మైనింగ్ వ్యవహారాలు మరియు అవినీతి అంశాలపై మాజీ రెడ్కో చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు వై. సతీష్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమని బీఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకుడు కొమరం సిద్దు విమర్శించారు.

ఆదివారం విడుదలచేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రస్తావించిన ప్రతిసారి అధికార పార్టీ నాయకులు అసహనం ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ములుగు జిల్లాలో ఇసుక తవ్వకాలు, డీసిల్టేషన్ పనులు, సహజ వనరుల వినియోగంపై వస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ నాయకులు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వై. సతీష్ రెడ్డి గత అనేక సంవత్సరాలుగా జిల్లా ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించారని, కరోనా మహమ్మారి, వరదలు వంటి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.బహిరంగ చర్చకు సిద్ధంఇసుక తవ్వకాల వ్యవహారంపై మేడారం పేరును ప్రస్తావిస్తూ రాజకీయ ఆరోపణలు చేయడం కంటే, ములుగు జిల్లా కేంద్రంలో లేదా కలెక్టరేట్ ఎదుట బహిరంగ చర్చ నిర్వహించాలని కొమరం సిద్దు సవాల్ విసిరారు. సంబంధిత శాఖల రికార్డులు, అనుమతులు, నిర్వహణ వివరాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలిజిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సహజ వనరుల వినియోగం, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. విమర్శలను ఎదుర్కొనే బదులు బెదిరింపులు, వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.మంత్రి పదవిలో ఉన్నవారు ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ విమర్శలను స్వీకరించే సంస్కారం కలిగి ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున జరుగుతున్న పోరాటం కొనసాగుతుందని, ప్రజల ప్రయోజనాల కోసం ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# విద్యార్థులు తల్లిదండ్రులు చూసి గర్వపడే స్థాయికి ఎదగాలి

**ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని అబ్దుల్ కలాం అంతటి గొప్పవారు కావాలి**

**ఆణిముత్యాలను వెలికితీస్తున్న కత్రం ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ.**

**నియోజకవర్గం నుండి 1000 మంది డాక్టర్లు, ఇంజనీర్ల తయారే లక్ష్యం.. - కత్రం శ్రీకాంత్ రెడ్డి**




**కోదాడ, జూన్ 21 (మీడియా టుడే)-:**

విద్యార్థులు జీవితంలో గొప్ప విజయాలు సాధించాలంటే నిర్దిష్టమైన సూత్రాలు పాటించాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి, అభిజ్ఞ దంపతులు 2026 పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్‌షిప్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 39 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.4,20,000 నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదవడమే కాకుండా పాఠ్యాంశాల సారాంశాన్ని గ్రహించాలన్నారు.మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం చెప్పినట్లు లక్ష్య సాధన కోసం నిద్రపట్టకుండా చేసే కలలను కనాలి. తల్లిదండ్రులు గర్వపడేలా, చదివిన పాఠశాలకే రేపు ముఖ్యఅతిథిగా వెళ్లేలా, మీ సంతకాన్ని ఒక ఆటోగ్రాఫ్‌గా మార్చుకునేలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి.అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.శ్రీకాంత్ రెడ్డి గ్రామీణ విద్యార్థుల పాలిట ఆణిము త్యాలను వెలికితీస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పదో తరగతి వరకు మార్కులు కేవలం పునాది మాత్రమేనని, ఇంటర్ తర్వాత వచ్చే ఐఐటీ, నిట్, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఈ సూపర్ 39 విద్యార్థులు సీట్లు సాధించి దేశానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. మాతృభూమిని స్వర్గంతో సమానంగా భావించి, విదేశాల్లో ఉంటూనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం శ్రమిస్తున్న శ్రీకాంత్ రెడ్డి దంపతులను, ప్రతిభకు కారణమైన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. కత్రం ఫౌండేషన్ సభ్యులు మాజీ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సలీం షరీఫ్, శ్రీనివాసరావు, క్లబ్ అధ్యక్షులు కత్రం సీతారాం రెడ్డి, కార్యదర్శి పోటు రంగారావు, నాని, సీనియర్ న్యాయవాది నాగార్జున, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బడుగుల సైదులు, బంధం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, తీగల నరేష్, కత్రం కిరణ్, ముడియాల సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**భూపాలపల్లి / గణపురం మీడియా టుడే జూన్ 21**

గణపురం మండలంలో ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ ఆవరణలో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివశంకర్, డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.యోగ గురువు కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు ధ్యాన సాధనలను ప్రదర్శించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని ఆయన వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో



విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం సానుకూల ఆలోచనలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు యోగా పట్ల విశేష ఆసక్తి కనబరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా అందరూ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సంకల్పం చేశారు.

# ఈనెల 26న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు

**పద్మశాలి ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలి**

**అనంతుల లక్ష్మీనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు**

**తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం**



**కొత్తగూడెం :జూన్ 21 వినోద్ మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం (ప్రాఖా) అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో గల స్వకులశాలి సమాజ భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం, పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంఘం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి ఉద్యోగులు ఒకే వేదికపై సమావేశమై పరస్పర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు సంఘ బలోపేతానికి ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దూలం నటరాజ్, గొట్టిముక్కుల మహేందర్, పసునూతి వెంకటేశ్వర్లు, కొండి పద్మజ, పుట్ట లింగమూర్తి, దిగిదారి రాము తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ, జూన్ 21 (మీడియా టుడే):**

కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ను కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె హెల్త్ చెకప్ చేయించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..దిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరం అన్నారు.కోదాడ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు.జీవి హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు , కారింగుల అంజన్ గౌడ్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సి లర్లు,డాక్టర్ సుబ్బారావు, కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడ టౌన్ లో ఉన్న వివిధ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు**

**జయకృష్ణ హాస్పిటల్ పున:ప్రారంభం**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ పట్టణంలో జయకృష్ణ హాస్పిటల్ ఆదివారం సాయంత్రం పున ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మెదక్ ప్రాంతం లో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ చెదల్ సంధ్య నవీన్, మన్సూర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, డాక్టర్లు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడి స్వామికి ప్రతిష్టాత్మక బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందజేత

**అవార్డు అందజేస్తున్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీరాం బానోత్**



**మీడియా టుడే,జూన్ 21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్ రక్త దాత మేడి స్వామికి ప్రతిష్టాత్మక బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు-2026 మాతృదేవో భవ పితృదేవో భవ సంస్థ 7వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీరాం బానోత్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో రక్త దాతగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న విశేష సేవలను గుర్తుంచి.ఈ పురస్కారం చేసినట్లు మాతృదేవో భవ పితృదేవో భవ సంస్థ వ్యవస్థాపకులు డా కురుమేటి నవీన్ తెలిపారు.మేడి స్వామి మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా సమాజం కోసం పని చేస్తానని తెలిపారు.ఈ అవార్డు అందజేసిన మాతృదేవో భవ పితృదేవో భవ సంస్థ వారికీ ధన్యవాదములు తెలిపారు.

# యోగాతోనే యోగం..

**సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రత్నమాల...**

**యోగా ట్రైనర్ రాయిపెల్లి యాకయ్య.**

**తొర్రూర్,జూన్ 21 (మీడియా టుడే)**

ప్రస్తుత పరిస్థితులలో యోగాతోనే యోగం అని మనిషి శరీరానికి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రత్నమాల మరియు యోగా ట్రైనర్ రాయపల్లి యాకయ్య అన్నారు.యోగ అంటే మనసును శరీరాన్ని కలపడం అని అదేవిధంగా యోగా అంటే జీవనశైలిలో మార్పు చేసుకోవడం అని ప్రతి మనిషి యొక్క ఆలోచనపైనే వారి యొక్క జీవన విధానం ఆధారపడి ఉంటుందని సృష్టి ఎప్పుడూ మారదని ప్రతి మనిషి తను చూసేటువంటి దృష్టి కోణాన్ని మార్చుకోవాలని ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి మనిషి తన దైనందిన జీవితంలో డబ్బే పరమావధిగా జీవించడం జరుగుతుంది.అలా కాకుండా ఆరోగ్యం పరమావధిగా జీవించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్నీ చేయడం సాధ్యమవుతుందని అన్నారు.యోగా అంటే మనల్ని మనం కొత్తగా ఆవిష్కరించుకునే జీవన జీవన విధానం, ఈ విశ్వం మనుషులంతా ఒక్కటే అని యోగా చెబుతుంది,

జీవితాన్ని మార్చే ఒక నిరంతర ప్రక్రియనే యోగా దీనివల్ల శ్వాసకు శరీరానికి ఆలోచనలకు మధ్య సమతుల్యత ఏర్పడుతుంది, శరీరానికి బలం మనస్సుకు ప్రశాంతత చేకూరుతుంది.యోగ వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి ప్రతి కణానికి ఆక్సిజన్ అంది రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, ఇది నిత్య నూతనం సర్వరోగ నివారిణి, యోగా అనేది ఒక శాస్త్రం శరీరం ఆలయమైతే అందులో వెలిగే జ్యోతి యోగ. యోగా వల్ల న్యూరో ప్లాస్టిసిటీ ప్రక్రియ వేగవంతం అవుతుంది ఇది మానసిక ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుందని వివిధ పరిశీలనల ద్వారా తేలింది. ఇది ఒక సంపూర్ణ జీవన విధానం దీనివల్ల ఆలోచనలు సానుకూలంగా ఉంటాయి. ప్రతి దినం ప్రశాంతంగా సాగాలంటే యోగా తప్పనిసరి సూర్య నమస్కారాల ద్వారా కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి కపాలభాతి వల్ల, భుజంగాసనం వల్ల పోషణ స్థాయి పెరిగి గుండె జబ్బులు నుండి ఉపశమనం కలుగుతుంది ఉత్తానసనం మానసిక ఒత్తిడి నుండి బయటపడేందుకు ఉపయోగపడుతుంది భుజంగాసనం వల్ల హార్ట్ స్ట్రోక్ తగ్గే అవకాశం ఉంది శ్వాస శ్వాసపై ధ్యాస వల్ల మెదడును సమూలంగా మార్చుకోవచ్చు ఆరోగ్యమే మహాభాగ్యం మనందరికీ తెలుసు ఎప్పుడో ప్రాచీన కాలంలోనే మన భారత దేశంలో యోగ ఉన్నట్లుగా చరిత్ర చెబుతుంది జూన్ 21,2015 నుండి మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో ఐక్యరాజ్యసమితిలో వివిధ దేశాల ద్వారా ఆమోదం పొంది అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అందరం ప్రతిరోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవితాన్ని గడుపుదాం... ప్రత్యేకంగా అంతర్జాతీయ



యోగా దినోత్సవం రోజున పాఠశాలలో యోగా ట్రైనర్ రాయపల్లి యాకయ్య ఆధ్వర్యంలో పిల్లలకు యోగ యొక్క విశిష్టతను ఆసనాల యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ప్రాణాయామం ఆసనాలు మరియు మెడిటేషన్ చేయించడం జరిగింది యాకయ్య మాట్లాడుతూ,యోగా అనేటువంటిది అష్టాంగ నియమాలను కలిగి ఉంటుందని ఇందులో చివరిది సమాధి అని ఆసనాలు యోగాలో ఒక భాగం మాత్రమే అని ప్రతిరోజు పెద్దవాళ్లు చిన్నవాళ్లు ఎక్సర్సైజులు ఆసనాలు వ్యాయామం నడక ఇలాంటివి చేస్తూ చివరగా సమాధి అభ్యాసం చేసినట్లయితే మనసు ప్రశాంతంగా ఉండి అనారోగ్యాలు దరి చేరవని సంపూర్ణవంతమైన ఆరోగ్యవంతులుగా జీవిస్తూ ఆనందంగా సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని అదేవిధంగా పిల్లలు ప్రతిరోజు యోగాబ్యాసం చేయడం వల్ల ధారణ శక్తి పెరిగి ఏకాగ్రతతో మంచి జ్ఞానవంతులుగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు.యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటుగా మానసిక ఆరోగ్యం వస్తుందని మనిషి ఎప్పుడైతే మానసికంగా దృఢంగా ఉంటాడో అప్పుడే శారీరక దృఢత్వం సాధ్యమవుతుంది అని అన్నారు అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెబుతుంటారు అని గుర్తు చేశారు.ఆధ్యాత్మికంగా జీవాత్మను పరమాత్మలో కలపడం యోగ అంటారని వివరించడం జరిగింది.పిల్లల చేత పద్మాసనం, వజ్రాసనం, మండూకాసనం,ఆఫ్ సిట్టింగ్ శలభాసనం ,వృక్షాసనం, గోముఖాసనం, హలాసనం,శవాసనం లాంటి ఆసనాలతో పాటుగా సూర్య నమస్కారాలు,నాడీ శోధన, బస్త్రిక, కపాల బాతి లాంటి ప్రాణాయామాలు మరియు వివిధ రకాల ఎక్సర్సైజులు చేపిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడి నాగ మోహిని,పిఈటి ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను**

# ఉపయోగించుకునేలా చైతన్యం చేయడం కోసం గో టు విలేజ్

**ప్రతి మాదిగ విద్యార్థి చదవాలి**

**ప్రతి మాదిగ యువత ఉద్యోగం సాధించాలి**

**ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ**

**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణంలో చేపట్టాలని తెలియజేస్తూ"గో టు విలేజ్"కార్యక్రమం సందర్భంగా ఉన్న ప్రతి గ్రామాంలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు.నూతన ఎమ్మార్పియస్,ఎంఎస్పీ, ఎమ్మెస్ఎఫ్ గ్రామ శాఖలను ఎన్నుకోవడం జరిగింది.దండోరా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎర్ర జాన్సన్ మాదిగ జీవిత భాగస్వామిని గౌరవంతో ఎమ్మార్పియస్ పక్షాన సన్మానించడం జరిగింది.గుండ్ల గూడెం నూతన ఎమ్మార్పియస్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర మధు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర మహేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా గ్యార శ్రీకాంత్ మాదిగ,కార్యదర్శిగా బొల్లం కరుణాకర్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా ఎర్ర సురేష్ మాదిగ, మద్దూరి మధుకర్ మాదిగ,ఇంజ రాము మాదిగ,ఎర్ర మహేందర్ మాదిగ,ఎర్ర సుదర్శన్ మాదిగ, గ్యార సాయి మాదిగ,మద్దూరి సందీప్ మాదిగ,ఎర్ర రాజశేఖర్ మాదిగ,ఎర్ర చంద్రశేఖర్ మాదిగ, తాండ్ర సంపత్ మాదిగ,ఎర్ర ప్రవీణ్ మాదిగలు;గుండ్లగూడెం నూతన



ఎంఎస్పీ కమిటీ అధ్యక్షులుగా భైరపాక ఇసాక్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా గుంపుల విజయ్ మాదిగ, అధికార ప్రతినిధిగా పర్రె ప్రభాకర్ మాదిగ,కార్యదర్శిగా గ్యారా పరుశరాములు మాదిగ,కార్యవర్గ సభ్యులుగా ఎర్ర ఆనంద్ మాదిగ, మోత్కూపల్లి రాజు మాదిగ,ఎర్ర అనిల్ మాదిగ,గొల్లపల్లి ప్రసాద్ రావ్ మాదిగ,గొల్లపల్లి అశోక్ మాదిగలు;గుండ్లగూడెం నూతన ఎమ్మెస్ఎఫ్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర అఖిల్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా మోత్కూపల్లి సహర్ష్ మాదిగ,అధికార ప్రతినిధిగా గ్యార భరణ్ మాదిగ,కార్యదర్శిగా గ్యార పవన్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా గ్యార అవినాష్ మాదిగ,బొల్లం చరణ్ మాదిగ,గంపల లోకేష్ మాదిగ,ముద్దేపాక కరణ్ మాదిగ, ముద్దేపాక కార్తీక్ మాదిగ, ముద్దేపాక కౌశిక్ మాదిగ, చీటకోరు రాజ్ మాదిగ,మద్దూరి మాణితేజ్ మాదిగలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ రావ్ మాదిగ,పట్టణ అధ్యక్షులు పుల్లూరి రవి మాదిగ, వి ఎచ్ పియస్ జిల్లా నాయకులు జాలపు సిద్దా రెడ్డి,ముక్క స్వామి మాదిగ,భైరపాక ఇసాక్ మాదిగ, పర్రె ప్రభాకర్ మాదిగ,ఎర్ర మధు మాదిగ,ఎర్ర మహేష్ మాదిగ,గ్యార శ్రీకాంత్ మాదిగ,బొల్లం కరుణాకర్ మాదిగ,ఎర్ర సురేష్ మాదిగ,మద్దూరి మధుకర్ మాదిగ,ఇంజ రాము మాదిగ,ఎర్ర మహేందర్ మాదిగ,ఎర్ర సుదర్శన్ మాదిగ,గ్యార సాయి మాదిగ, మద్దూరి సందీప్ మాదిగ,ఎర్ర రాజశేఖర్ మాదిగ,ఎర్ర చంద్రశేఖర్ మాదిగ,తాండ్ర సంపత్ మాదిగ, ఎర్ర ప్రవీణ్ మాదిగ,విజయ్ మాదిగ,గ్యారా పరుశరాములు మాదిగ, ఎర్ర ఆనంద్ మాదిగ, మోత్కూపల్లి రాజు మాదిగ,ఎర్ర అనిల్ మాదిగ,గొల్లపల్లి ప్రసాద్ రావ్ మాదిగ,గొల్లపల్లి అశోక్ మాదిగ ఎర్ర అఖిల్ మాదిగ,మోత్కూపల్లి సహర్ష్ మాదిగ,గ్యార భరణ్ మాదిగ,గ్యార పవన్ మాదిగ, గ్యార అవినాష్ మాదిగ ,బొల్లం చరణ్ మాదిగ,గంపల లోకేష్ మాదిగ,ముద్దేపాక కరణ్ మాదిగ, ముద్దేపాక కార్తీక్ మాదిగ, ముద్దేపాక కౌశిక్ మాదిగ, చీటకోరు రాజ్ మాదిగ,మద్దూరి మాణితేజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న**

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నక్క మహేష్ -- మధుశ్రీ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు, యాట పొట్టేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కొత్త ఇంటిలో అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. పేద కుటుంబాలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక గృహాల్లో ఇబ్బందులు పడకుండా శాశ్వత గృహాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల అమలులో విశేష పురోగతి సాధించామని, రాష్ట్రవ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, ప్రభుత్వ సంకల్పమే కారణమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబం సొంత ఇంటిలో ఆనందంగా జీవించే రోజులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పేదల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పలు గ్రామాలలో బాధితులకు ఆర్థిక సహాయం



**గుర్రంపోడు మండలం నల్లగొండ జిల్లా మీడియా టు డే**

గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కొప్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ర శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆయనను కలిసి ధైర్యం చెప్పారు.వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా,ఇటీవల మరణించిన తరి.నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయన భార్య వెంకటమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్,వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్,గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 21**



మెదక్ పట్టణంలో చారి హాస్పిటల్ ను పునః ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కుమార్ ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్లు అశోక్ కుమార్, డాక్టర్ చక్రధర్ క్రిటికల్ కేర్ అన్ని రకాల జబ్బులకు ఆధునికత పరికరాలతో అన్ని రకాల వ్యాధులకు చికిత్స అనించపడుతుందని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.

## జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్ దంపతులు

**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



మాజీ మంత్రి,సీనియర్ కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ దంపతులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నజీర్ బాయ్, తంగళ్లపల్లి సురేష్ కుమార్, కూర శివకుమార్, మహమ్మద్ రఫీ ఉద్దీన్ గోరి, గుమ్మిడేల్లి రమేష్, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న పూలపెల్లి సోంరెడ్డి

**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం అడ్డగూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూలపెల్లి సోంరెడ్డి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కన్నీబోయినా నరసింహ యాదవ్ మాట్లాడుతూ సోంరెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూల పెల్లి సోంరెడ్డి పాత్ర విశేషమని,పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. "పదవులు శాశ్వతం కావు కానీ ప్రజల కోసం చేసిన సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది. అలాంటి సేవా మార్గంలో నడుస్తున్న నాయకుడు పూలపెల్లి సోంరెడ్డి అని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే,జూన్ 21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

జాగృతి విద్యా సంస్థల చైర్మన్ , జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి అన్న కుమారుని వివాహానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ వివాహ మహోత్సవంలో కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## పాల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు




**ముథోల్ జూన్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

నియోజకవర్గానికి చెందిన పాల ఉత్పత్తిదారులు, పాడి పరిశ్రమ రైతులు భైంసా పట్టణంలోని గణేష్‌నగర్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పాలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ఉత్పత్తి వ్యయాలు రోజురోజుకు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లీటరు పాలకు కనీసం రూ.70 ధర కల్పించాలని ప్రభుత్వాన్ని పాల వ్యాపారులను కోరారు. సంఘ అధ్యక్షుడిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్ ఎన్నికయ్యారు. రైతులు మాట్లాడుతూ పాలిచ్చే గేదె ధర ప్రస్తుతం రూ.1 లక్షకు పైగా పలుకుతోందని, పశువుల మేత, దాణా, మందులు, నిర్వహణ ఖర్చులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. అయితే పాల ధరలు మాత్రం అందుకు అనుగుణంగా పెరగకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.పాల వ్యాపారులు, డెయిరీ యాజమాన్యాలు, హోటల్ నిర్వాహకులు పాల ఉత్పత్తిదారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధర చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. పాడి రైతుల హక్కుల సాధన కోసం సంఘం తరఫున భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

## ఏ 4 యోగ అకాడమీ ప్రారంభం

**ఖమ్మం జూన్ 21(మీడియా టుడే)**



ఖమ్మం నగరం: ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 4 యోగ అకాడమీ ని ఖమ్మం పట్టణ ప్రముఖులు మిక్కిలినేని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మానవ జీవితంలో జీవనశైలి కారణంగా అనేక రుగ్మతలకు అనారోగ్యాలకు గురవుతున్నారు జీవన శైలిని మార్చుకొని ప్రతిరోజు యోగా ఆసనాలు చేస్తూ ఆరోగ్యాన్ని బాగుపరుచు కోవచ్చని పలువురు వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ 4 యోగ అకాడమీ చైర్మన్ అజిత్ అలీ, ఖమ్మం యోగ కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ, ఎస్ కే ఖాదర్, ఇంపాక్ట్ ఐసిఐ ఆర్పి నవాబు పాషా, ఎండి ఆశ తదితరులు ఏ 4 యోగ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్య ద్వారానే దేన్నైనా సాధించవచ్చు

### సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

**నడిగూడెం, జూన్ 21(మీడియా టుడే):**



విద్య ద్వారానే దేన్నైనా సాధించవచ్చునని, చదువుకు పేదరికం అడ్డు కాదని సిబిఐ మాజీ డైరెక్టర్ బీడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ కు నడిగూడెం మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్కూల్ ఫస్ట్ ర్యాంకు సాధించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన మొక్క సంజనకు ఆదివారం ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంజనకు పదివేల రూపాయల నగదును అందజేశారు. నడిగూడెం మండల వ్యాప్తంగా ఐదుగురు విద్యార్థులు ఓ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను స్కూల్ యాజమాన్యంతో పాటు, తల్లిదండ్రులు, ఓ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు

# రాజయోగము ద్వారానే "విశ్వ పరివర్తన"

### బ్రహ్మకుమారీస్ సెంటర్లో ఉచిత "రాజయోగ" శిక్షణ

### బ్రహ్మకుమారీ చంద్రావతి



**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

నరుని నారాయణునిగా, నారీని శ్రీ మహాలక్ష్మిగా మార్చడమే బ్రహ్మకుమారీల ఏకైక లక్ష్యమని, పునర్జన్మల కారణంగా మానవుడు కోల్పోయిన దైవీ గుణాలను తిరిగి పొందడం, తమోగుణి కలియుగాన్ని సతోగుణి స్వర్ణిమ యుగంగా మార్చడం కేవలం రాజయోగాభ్యాసం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని బ్రహ్మ కుమారీస్ భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి దాదీ అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వాసవి క్లబ్ భువనగిరి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఇంటర్నేషనల్ యోగ దినోత్సవాన్ని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల బ్రహ్మకుమారీస్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులు మాధవులుగా మారే రోజు త్వరలోనే రానుందని తెలిపారు. స్వర్ణిమ భారతదేశంలోని మౌంట్ అబూ కేంద్రంగా పనిచేస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ విశ్వంలోని రెండు వందల దేశాలకు పైగా విస్తరించిందని తెలిపారు. విశ్వాత్మలందరూ పరంపిత శివ పరమాత్మ సంతానమని, ఆత్మిక స్వరూపంలో అందరూ సోదరీ సోదరులను తెలిపారు. పవిత్రత సుఖశాంతుల కు జనని అని తెలిపారు. బ్రహ్మచర్యం, పవిత్రత ఆధారంగా విశ్వ పరివర్తనకై బ్రహ్మక ుమారీలు గత 90 సంవత్సరాలుగా "అవినాశి రుద్రగీతా జ్ఞానయజ్ఞం" ను నిర్వహిస్తున్నారు అని తెలిపారు. బ్రహ్మ కుమార్ రామేశ్వర్ బాయ్ మాట్లాడుతూ ఆత్మ పరమాత్మల సంబంధాన్ని అనుభవం చేసుకోవడమే రాజయోగమని తెలిపారు. అన్ని యోగాల్లోకెల్లా రాజయోగం సర్వ శ్రేష్టమైనదని తెలిపారు. రాజయోగ అభ్యాసం చేయాలనుకునే వారికి స్థానిక బ్రహ్మకుమారీ సెంటర్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాసవి క్లబ్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీ సంస్థతో కలిసి యోగ డే నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్యానికి రాజయోగం, శారీరక ఆరోగ్యానికి యోగాసనాలు, ప్రాణాయామాలు అవసరమని తెలిపారు. అనంతరం పలు రకాల తేలికపాటి వ్యాయామాలు, యోగాసనాలు, ఎక్సర్సైజులు చేశారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఎమ్మార్వో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బికె జహంగీర్ కుమార్, బికె ప్రేమలత, బికె లావణ్య, బికె రాధమ్మ, బికె సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# "గాంధీ భవన్ సాక్షిగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### లక్ష మంది వికలాంగులతో గాంధీ భవన్ ముట్టడి

### భారత వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపు"



**నూతనకల్ జూన్ 21 (మీడియా టుడే)**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో త్వరలో 'గాంధీ భవన్ ముట్టడి' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాడు పీసీసీ అధ్యక్షుని హోదాలో గాంధీ భవన్ సాక్షిగా తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6,000కు పెంచుతామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం-2016ను సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో ఉన్న వికలాంగులందరికీ ఆర్టీసీ బస్సుల్లో 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ముఖ్యంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తమ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని. ముఖ్యంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నాడు పిసిసి అధ్యక్షుని హోదాలో గాంధీ భవన్ సాక్షిగా వికలాంగుల సమాజానికి అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చని తీరును నిరసిస్తూ, త్వరలోనే అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీ భవన్‌ను లక్షలాది మంది వికలాంగులతో ముట్టడించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వికలాంగుల తడాఖా ఏంటో చూపిస్తామని వెల్లడించిన ఆయన.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలనలో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వికలాంగుల సమాజానికి రక్షణే లేకుండా చేస్తున్నారని, ముఖ్యంగా ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వికలాంగులపై రోజురోజుకు దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోవడమే కాకుండా వికలాంగుల భూములను సకలాంగులు అక్రమంగా ఆక్రమించు కుంటున్నారని అన్నారు. ముఖ్యంగా నూతనకల్ మండలంలో ఇటీవల ఓ వికలాంగుడి పొలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, వికలాంగుడని కూడా చూడకుండా దాడులకు ప్రయత్నిస్తున్న తీరు తమను ఎంతో ఆవేదనకు గురి చేస్తోందని పేర్కొన్నారు. వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.సంఘం మండల అధ్యక్షులు బాణాల వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం రాష్ట్ర నాయకులు నవీన్ రెడ్డి, సంఘం మండల నాయకులు కొనతం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేత కుట్రను అడ్డుకుంటాం

**నారాయణఖేడ్, జూన్ 21:**



ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, దీనికి నిరసనగా ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చిందని నారాయణఖేడ్ టౌన్ సెక్రటరీ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 23 వేల పాఠశాలలను ఎత్తివేసి, మూడు లేదా నాలుగు మండలాలకు ఒకే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లేదా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచన గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావడంతో పాటు విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈవో, డీఈవో పోస్టులతో పాటు టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ ఘటనలకు తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రజల కోసం పోరాటమే లక్ష్యం

### పదవులు శాశ్వతం కాదు... ప్రజల విశ్వాసమే అసలైన బలం

### బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : రాచకొండ శివకుమార్

**ఉప్పల్, జూన్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**



పదవులు వస్తాయి... పోతాయి... కానీ ప్రజల కోసం చేసే పోరాటం ఎప్పటికీ ఆగదని బీజేపీ యువ నాయకుడు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ అన్నారు. బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని తెలిపారు. ఈటల రాజేందర్ నాయక త్వంలో, పార్టీ సీనియర్ నాయకులు గోనె శ్రీకా ంత్ ముదిరాజ్, పిట్ల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడు తున్నామని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధుల సాధన కోసం తన వంతు ప్రయత్నం కొనసాగిస్తున్నానన్నారు. ప్రజల ప్రేమ, ఆదరణే తనకు అసలైన బలమని శివకుమార్ అన్నారు. అధికారం కంటే ప్రజల విశ్వాసమే గొప్పదని పేర్కొ న్నారు. బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## నీట్-యూజీ 2026 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 21 (మీడియా టుడే)**



నీట్ యూజీ-2026 పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల తనిఖీ విధానం, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష ముగిసే వరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే: కూనంనేని

- సీపీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన రాష్ట్ర కార్యదర్శి
- ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యమని వెల్లడి
- నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచన




**ఉప్పల్, జూన్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి సీపీఐ నాయకుల రాజకీయ శిక్షణ తరగతులు ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం నిరంతరం మాట్లాడేది, పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు తమను తాము సిద్ధం చేసుకుని కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాల ఏర్పాటు దిశగా పనిచేయాలని సూచించారు.కార్మికుల హక్కులు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి సమస్యలను సీపీఐ పార్టీ బాధ్యతగా తీసుకుని పోరాడుతోందని తెలిపారు. స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతు కమ్యూనిస్టులేనని, సమాజంలో అసమానతలు, దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిస్టుల అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా అంశంపై మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ఇందుకోసం అన్ని వర్గాలను కలుపుకుని సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్ బోస్, సైకాలజిస్ట్ హరీష్ ఆజాద్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, జిల్లా నాయకులు దామోదర్ రెడ్డి, సాయిలు గౌడ్, స్వామి, లక్ష్మి, ధర్మేంద్ర, శంకర్రావు, శంకర్, సత్యప్రసాద్, కిషన్, హరినాథ్, నర్సింహా, శ్రీనివాస్, యాదయ్య గౌడ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మెగా ఆరోగ్య శిబిరం

- ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు
- వందలాది మందికి బీపీ, షుగర్, కంటి, దంత పరీక్షలు
- శిబిరాన్ని సందర్శించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జూన్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**



బీరప్పగడ్డ డివిజన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్‌లోని సెంట్ మార్క్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో వందలాది మంది పాల్గొని రక్తపోటు, మధుమేహం, సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఈసీజీ, ద్విమితీయ ఎకో, వెల్‌నెస్ సేవలు, రక్తదానం వంటి వైద్య సేవలను ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై శిబిరాన్ని పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. సెంట్ మార్క్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సమీర్ పాల్గొని సమాజానికి ఉపయోగపడే ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన ఇర్షాద్ ఖాన్‌ను అభినందించారు. వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తమ ప్రాధాన్యత అని, భవిష్యత్తులో కూడా ఉచిత ఆరోగ్య శిబిరాలు, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘపతి రెడ్డి, బజార్ జగన్ గౌడ్, ఎం. రాజేష్, ఆకిటి ఆగంరెడ్డి, రఘు తదితరులుపాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 21)



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ (గద్వాల) ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దిగ్విజయంగా నిర్వహించారు. పట్టణ ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఆరోగ్యమే మహాభాగ్యం – యోగాను సాధిద్దాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాంఅనే నినాదంతో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి గద్వాల పట్టణ యోగ గురువుగారు శివానంద విచ్చేసి, యోగాసనాలు, ప్రాణాయామం, వివిధ ఆసనాలను ఎలా చేయాలో నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వయంగా యోగాసనాలు వేసి అందరిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు వాసవి క్లబ్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పత్తి శ్రీహరి నరహరి హనుమంతయ్య బి.ఎం.రవి ప్రకాష్ కందూరి శరత్,మరిడి శ్రీకాంత్ వాసు నటరాజ్ మేడిశెట్టి మణికంఠ పత్తి శ్రీధర్, రఘు గుంతకల్యాణ్ వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కైవాక్‌లో సోమవారం విద్యుత్ నిర్వహణ పనులు

### లిఫ్టులు, ఎస్కలేటర్లు తాత్కాలికంగా నిలిపివేత

**ఉప్పల్, జూన్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ స్కైవాక్‌లో వార్షిక నిర్వహణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం విద్యుత్ నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు హెచ్ఎండీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరా నిలిచే సమయంలో ఉప్పల్ స్కైవాక్‌లోని లిఫ్టులు, ఎస్కలేటర్లు తాత్కాలికంగా పనిచేయవని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాల మెరుగుదల కోసం నిర్వహణ పనులు చేపడుతున్నందున ప్రయాణికులు సహకరించాలని కోరారు. ఈ కారణంగా కలిగే అసౌకర్యానికి హెచ్ఎండీఏ అధికారులు చింతిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపారు.

## శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి చేయడం కొరకు టెండర్లకు ఆహ్వానం

### కొప్పునూరు గ్రామ అభివృద్ధిపై జూపల్లి ప్రత్యేక దృష్టి

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 21**

చిన్నంబావి మండల కొప్పునూరు గ్రామంలోశ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి చేయుట కొరకై తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించారు. టెండర్ అంచనా విలువ 1779604/- రూపాయలతో తేదీ 20/06/26 నుండి 4/7/26 వరకు టెండర్లను ఆహ్వానించడం జరుగుతుంది. టెండర్లు అయిన తక్షణమే దేవాలయం పనులు మొదలుకాబోతున్నాయని తెలుపుటకు సంతోషిస్తున్నాం దేవాలయం అభివృద్ధి కొరకు ముందడుగు వేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి కి మంత్రి జూపల్లి కృష్ణారావు కి కొప్పునూరు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న.

## స్కూల్ బస్సులలో ప్రయాణం సురక్షితమేనా?

### రవాణా, పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని తల్లిదండ్రుల విన్నతి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**




కీసర జూన్ 22 పిల్లలను పాఠశాలలకు తరలించే బస్సులు భద్రమేనా? అనే సందేహం ఇప్పుడు కీసర మండలంలో సర్వత్ర వ్యక్తమవుతోంది. పుట్ట గొడుగుల్లా వెలసిన ప్రైవేటు పాఠశాలలు.. లక్షల్లో పీజులు వసూలు చేస్తున్నప్పటికీ అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడిపిస్తున్నారా?అన్న ప్రశ్న ఇప్పుడ విద్యార్థుల తల్లిదండ్రుల లో నెలకొన్నది. స్కూల్ బస్సు అంటే మామూలు విషయం కాదు. చిన్నారుల ప్రాణాలు ఇందులో దాగి ఉంటాయి. ఇక స్కూల్ బస్సులో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. కానీ ఇది చాలా బస్సుల్లో అలంకార ప్రాయంగా మారింది. ప్రతి బస్సులో ఒక అసిస్టెంట్, 60 ఏళ్లలోపు వయస్సు ఉండి, హెవీ వెకిల్స్ పై ఐదు సంవత్సరాల అనుభవం, మంచి కంటి చూపు ఆరోగ్యం కలిగిన డ్రైవర్ ఉండాలి. బస్సుకు సంబంధించిన అన్ని పేపర్లు,డ్రైవర్ కు విద్యార్థులు అందరు కనిపించేలా కుంభకారపు అద్దం బస్సులో ఏర్పాటు చేయాలి. నాణ్యమైన టైర్లను వినియోగించాలి. ఇలాంటి నిబంధనలు ఉన్నప్పటికీ ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు పాటిస్తున్నారా అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. సెవెన్ సీటర్ ఆటోలలో ఇష్టానుసారం విద్యార్థులను తరలిస్తున్న, రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటిని పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించడంతో ప్రవేట్ పాఠశాల స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా బస్సులు నడుపుతున్నారని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించి, తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు విన్నవించుకుంటున్నారు.

# అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణం...ప్రజా భద్రతపై పునరాలోచన అవసరం

### మున్న భాష ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు జోగులాంబ గద్వాల జిల్లా



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 21)** జోగులాంబ గద్వాల జిల్లాలోని అనంతపురం గుట్టల వంటి ఊరికి దూరమైన ప్రాంతంలో కోర్టు భవనాన్ని నిర్మించడం ప్రజల సౌకర్యం, భద్రత, న్యాయప్రవేశ హక్కు వంటి అంశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కోర్టు అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యాలయం కాదు; సాధారణ ప్రజలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, న్యాయవాదులు, సాక్షులు, బాధితులు సులభంగా చేరుకునే న్యాయస్థానం. ఊరికి దూరంగా, గుట్టల మధ్య కోర్టును ఏర్పాటు చేస్తే రాకపోకలు కష్టతరమవు తాయని ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు మున్న భాష ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ప్రజా రవాణా, వీధి దీపాలు, భద్రతా సిబ్బంది, అత్యవసర వైద్యసేవలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు లేకపోతే కోర్టుకు వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ముఖ్యంగా విచారణల కోసం తరచూ హాజరు కావాల్సిన మహిళలు, వృద్ధులు, చిన్నారులతో వచ్చే కుటుంబాలు మరియు దూర గ్రామాల ప్రజలకు ఇది మరింత భారంగా మారుతుందనారు సాయంత్రం తర్వాత లేదా వర్షాకాలంలో గుట్టల ప్రాంతాలకు వెళ్లడం ప్రమాదకరంగా ఉండవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సేవలు త్వరగా చేరుకోవడం కూడా కష్టమవుతుంది. న్యాయస్థానానికి వచ్చే సాక్షులు, ఫిర్యాదుదారులు, బాధితుల భద్రతకు ఇది ఆందోళనకరమైన అంశం. కోర్టు నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేసే సమయంలో ప్రజల అందుబాటు, రవాణా సౌకర్యం, భద్రత, పార్కింగ్, దివ్యాంగులకు సౌకర్యాలు, విద్యుత్ తాగునీటి వసతులు వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనారు. ప్రజలకు సులభంగా చేరుకునే పట్టణం లేదా ప్రధాన రహదారికి సమీపంలోని అనుకూల ప్రదేశంలో కోర్టును నిర్మించడం ఉత్తమ నిర్ణయం అవుతుంది. అందువల్ల అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణ నిర్ణయాన్ని సంబంధిత అధికారులు పునరాలోచించాలనీ కోరారు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మేధావులు కలిసి నిర్ణయం తీసుకునే విధంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు

# భద్రాచలంలో అంగరంగ వైభవంగా గోదావరి నదీహారతి

### - 108 ప్రమిదలతో దీపోత్సవం, ప్రత్యేక పూజలు



**భద్రాచలం, జూన్ 21(మీడియా టుడే):**

సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రమైన భద్రాచలంలోని గోదావరి కరకట్ట వద్ద ఆదివారం సాయంత్రం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి మాతకు నదీహారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురోహితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం ప్రజలు, భక్తుల ఆదరాభిమానాలతో గోదావరి నదీహారతి అంగరంగ వైభవంగా జరుగుతోందన్నారు. నిజ జ్యేష్ఠ మాస శుద్ధ సప్తమి ఆదివారం కావడం, సూర్యవంశానికి చెందిన శ్రీరామచంద్రునికి ఈ రోజు విశేష ప్రాధాన్యం ఉండడంతో గోదావరి మాతకు హారతి సమర్పించడం అత్యంత మంగళకరమని పేర్కొన్నారు. సాయంత్రం 6.30 గంటలకు "జై శ్రీరామ" నామస్మరణతో ప్రారంభమైన కార్యక్రమంలో గణపతి పూజ, 108 ప్రమిదలతో దీపోత్సవం, గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి 108 సార్లు శ్రీరామ నామస్మరణ చేయించి, ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామివారికి 12 సార్లు, అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతి సమర్పించారు. లోకకల్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి అనుగ్రహంతో పాటు గోదావరి మాత ఆశీస్సులు పొందుతారని రవికుమార్ తెలిపారు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు కూడా నదీహారతిలో పాల్గొని పునీతులవుతున్నారని చెప్పారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి, రామకృష్ణ దంపతులు, పీవీఎస్ఎన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు పంపిణీ చేశారు. నదీహారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని భద్రాచలానికి చెందిన శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రామాచార్యులు, తేజశర్మ, సత్యప్రసాద్ శర్మ, సుబ్రహ్మణ్యాచార్యులు, వీరభద్ర శర్మ, అశోక్ కుమార్ శర్మ, శివతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి ఆచార్య కె. జయశంకర్ : దొమ్మటి కిరణ్ కుమార్ రావు



**ఉప్పల్, జూన్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మార్గదర్శకుడైన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కో–కన్వీనర్ కీర్తి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ జాతి గర్వించదగ్గ బిడ్డ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. 1952లో జరిగిన "ఇడ్లీ సాంబార్ గో బ్యాక్" ఉద్యమం నుంచి 1969 తెలంగాణ ఉద్యమం వరకు, అనంతరం మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సలహాలు, సూచనలు అందిస్తూ ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని అన్నారు. తెలంగాణ కోసం జీవించి, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆచార్య జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా "గాయత్రి".

- బిజెపిలో పనిచేసే సామాన్యులకే ప్రాధాన్యత నిస్తుంది
- గాయత్రికి నియామక పత్రాన్ని అందించిన జిల్లా అధ్యక్షులు బైరెడ్డి
- ధన్యవాదాలు తెలిపిన సముద్రాల గాయత్రి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 21 (మీడియా టుడే)**

భారతీయ జనతా పార్టీ అనుబంధ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పార్టీలో సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్న సముద్రాల గాయత్రిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులను ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆమెకు అందించడం జరిగింది. గాయత్రిని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియామకం చేయడంతో జిల్లావ్యాప్తంగా నాయకులు, కార్యకర్తల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా తనను నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఎన్. రామచంద్రరావు,బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ "మేకల శిల్పారెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు తనపై నమ్మకం ఉంచి జిల్లా బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా బాధ్యతను అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక మనసా వాచా కర్మణా తూచా తప్పక అందరి సలహాలు, సూచనలతో బిజెపి పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావాలి అన్న సంకల్పంతో ఆ దిశగా అడుగులు వేస్తూ పార్టీ ఎదుగుదలకి కృషి చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని వివరించారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి అందరి సహకారంతో ఎండగడతానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే విధంగా మహిళలను, కార్యకర్తలను సమీకరించి ఉద్యమాలు నిర్మింపచేస్తానన్నారు. అంతేగాక పార్టీ అధినాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలు అమలు చేసేందుకు వీలుగా మహిళలు, నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. జిల్లాలోని మండల, నియోజకవర్గాలలో మహిళా కమిటీలను నియమించి పార్టీ బలోపేతానికి కృషిచేస్తా నన్నారు.

# గుర్రం కృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి అంతిమయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు



**మీడియా టుడే వలిగొండ జూన్ : 21**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రిగారైన కృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదం జరిగి శనివారం రోజు మరణించారు. గుర్రం కృష్ణారెడ్డి అంత్యక్రియలు రెడ్ల రేపాక గ్రామం లో ఆదివారం రోజు జరిగే కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై అతని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గుర్రం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యుల పరామర్శించారు. గుర్రం కృష్ణారెడ్డి అంతిమయాత్రలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు చిట్టెడి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి సీనియర్ నాయకులు గరిశే రవి తుమ్మల యుగంధర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాశం సత్తిరెడ్డి సీనియర్ నాయకులు పల్సం సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభ వెంకట బాబు రెడ్డి గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ పైల్వాన్ పురం గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి మాజీ ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేశబోయిన సూర్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమిరెల్లి సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్క జంగారెడ్డి కొండూరు భాస్కర్ కొండూరు సాయి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని గుర్రం కృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బిల్యా తండాలో మహిళ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఎంత వీలైతే అంత తొందరగా బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని స్థానిక సర్పంచ్, కాంట్రాక్టర్,సంభదిత అధికారులకి సూచించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. సంఘబంధం కార్యాలయంలో కావాల్సిన ఫర్నిచర్,ఇతర సామగ్రిని స్వంతంగా,తమ ఫౌండేషన్ ద్వారా సమకూరుస్తామని బిల్యా తండాకు హామీనిచ్చిన బీర్ల ఐలయ్య.

# రాష్ట్ర ట్రెడు కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి అమ్మ ప్రథమ వర్ధంతిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/మల్హర్రావు మీడియా టుడే జూన్ 21**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# మానవత్వం చాటుకున్న గద్వాల పోలీస్ శాఖ



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 21)**
జోగులాంబ గద్వాల జిల్లాలోని నీట్ పరీక్ష కేంద్రాన్ని గుర్తించలేకపోయి మరో పరీక్ష కేంద్రానికి వెళ్లిన విద్యార్థిని సమయం మించి పోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ టి శ్రీను ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ద్వారా పోలీసు పెట్రోలింగ్ వాహనం పై సరైన పరీక్ష కేంద్రానికి చేరుకునేలా సహాయ సహకారాలు అందించారు ఇట్టి విషయాన్ని పరీక్ష కేంద్రం వద్ద చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులు చేసిన సహాయంపై అభినందించారు

# నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలి

## సబ్బాని సంతోష్




**మంథని జూన్ 21 (మీడియా టుడే):**
యోగా ద్వారా ప్రాణాయామం విశిష్టతను వివరిస్తూ వాటిలో పలు రకాలను గురించి చెబుతూ దాని ఉపయోగాలను యోగా గురువులు ఏపీ రావు, కనుకుంట్ల స్వామి వివరించినట్లు సబ్బాని సంతోష్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంథని కాలేజీ గ్రౌండ్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్బాని సంతోష్ మాట్లాడుతూ సూర్య నమస్కారాలు , తడాసనాలు వజ్రసనాలు, కుక్కుటసనం, వక్రాసనం వేయించినట్లు అని తెలిపారు.నిద్రలేమి సమస్యలు, మలబద్ధకం శరీరంలో కలిగే వివిధ రకాల నొప్పులకు, బీపీ సంబంధిత వ్యాధులకు ఏ ఆసనాలు వేయడం వల్ల నిత్యజీవితంలో ప్రతిక్షణం ఉత్తేజవంతంగా ఉంటామనేది చక్కగా వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ భారత సాంస్కృతిక యోగ వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవం జరుపుకొనుటలో ఎనలేని కృషి చేశారన్నారు. యోగా పితామహుడు మహర్షి పతంజలిని స్మరిస్తూ ప్రపంచంలో ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. శారీరక, మానసిక రుగ్మతలకు దూరం కావాలన్నారు. ఈకార్యక్రమం సబ్బాని సంతోష్ఆధ్వర్యంలో నిర్వహించగా బోగోజు శ్రీనివాస్, సామల అశోక్ , ఆకులవేణు, దాసరి శ్రవణ్ కొమురవెల్లిహరి ప్రసాద్ , సబ్బని సమ్మయ్య, చిలువేరి సతీష్, కర్రు శ్రీనివాస్, రావికంటి మనోహర్, రవీందర్, సందీప్, వొడ్నాల శ్రీనివాస్, మా దాడి నరేందర్ రెడ్డి, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, ఈసంపల్లి కొమురయ్య రేపాక శంకర్ మరియు మంథని పురవాసులు తో పాటుగా మేరీ మీడియా ట్రిక్స్ స్కూల్ తరపున బూడిద శంకర్ ఆధ్వర్యంలో పిల్లల తో పాటుగా బోయిన్ పేట్ నిత్య యోగ శిక్షకులు నాగరాజు,సంజీవ్ , అర్జున్, తన్వి ,శాన్వి, ఆద్య తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డు మంజూరు నగర్ నాయకపు వాడ కాలనీలో ఈదురు గాలులు బీభత్సవం

**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 21**
భూపాలపల్లి 9వ వార్డ్ మంజూర్ నగర్ నాయకపువాడ కాలనిలో రాత్రి విచిన బలమైన ఈదురుగాలుల కారణంగా నాయకపువాడ ప్రాంతంలో భీముని మధునమ్మ లక్ష్మయ్య ఇంటి పైకప్పు ఎగిరిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకస్మాత్తుగా వీచిన గాలులకు ఇంటి రేకులు పైకప్పు పూర్తిగా దెబ్బతిని, ఇంట్లోని సామగ్రికి కూడా నష్టం వాటిల్లింది.అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సంఘటన స్థలాన్ని స్థానిక కౌన్సిలర్ అప్పం కిషన్ పరిశీలించి ఈ సమస్యని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టాన్ని అంచనా వేయించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సాయం చేసే విధంగా కృషి చేస్తానని అప్పం కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భీముని మల్లేష్ రమ సురేష్ నరేష్ గూగులోతు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగ డే



**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు యోగ డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి,ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు,మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం,తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేముల మహేందర్ స్ఫూర్తితో కూలీ,భూమి పోరాటాలు ఉధృతంగా నడపాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపు

**మీడియా టుడే, జూన్21/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 5వ వర్ధంతి స్ఫూర్తితో జిల్లాలో కూలీ, భూమి పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర 4వ మహాసభలలో పాల్గొంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం కామ్రేడ్ వేముల మహేందర్ 5వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ చిన్ననాటి నుండి ఎర్రజెండ చేతబట్టి వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో ఆనాడు గ్రామీణ స్థాయిలో జీతాలున్న జీతాలు పెరగాలని ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సామాజిక అణిచివేతకు గురవుతున్న దళితుల పక్షాన నిలబడి దళితవాడల అభివృద్ధి కోసం, సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం, జస్టిస్ పున్న కమిషన్ కోసం జరిగిన ఉద్యమాల్లో కూడా మహేందర్ పాత్ర గొప్పదని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామాన పేదల అభివృద్ధి కోసం జరిగే పోరాటాల ద్వారా ముందుకు తీసుకుపోవాలని కార్యకర్తలకు వారు సూచించినారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, మహిళ కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ, జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ , రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస చారి, సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, బొయ యాదయ్య ,మెతుకు అంజయ్య, వల్లంబట్ల శ్రీనివాస్ రావు , మానే సాలయ్య, రాపోతు పద్మ, చింతకాయల నర్సింహ, ప్రసాదం విష్ణు, చింతల సుదర్శన్, యాట బాలరాజు, కందుల హనుమంతు, మేడి ముకుందం, గాడి శ్రీనివాస్, కట్ట రవికుమార్ జిల్లా నాయకులు బొల్లెపల్లి కిషన్, షానకొండ వెంకటేష్, నేర్పండి మహేష్, యాట ముత్యాలు,పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్.జూన్21(మీడియా టుడే)**
ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పేర్కొన్నారు. పాత పాలమూరు ప్రాంతాల్లోని డివిజన్ నెంబర్ 10, 27,29 లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను మరియు పదవ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇళ్ల పథకం" ద్వారా పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం అందజేస్తోందని, దీనివల్ల వారు తమ అభిరుచికి అనుగుణంగా, నాణ్యతతో కూడిన ఇళ్లను స్వయంగా నిర్మించుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో కాంట్రాక్టర్ల ద్వారా నిర్మించిన ఇళ్లలో నాణ్యత లోపాలు ఉన్నాయని, అయితే ఇప్పుడు ప్రజలే తమ ఇళ్లను తాము నిర్మించుకోవడం వల్ల దీర్ఘకాలంగా నిలిచే బలమైన గృహాలు నిర్మితమవుతున్నాయని అన్నారు. ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం ఈ పథక విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.అలాగే పాత పాలమూరు రైసామజ్జిద్ ప్రాంతాల్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సుమారు రూ.4 కోట్ల వ్యయంతో డ్రైనేజ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభం కాగా, అవసరమైతే అదనంగా నిధులు కేటాయించి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, వచ్చే సంవత్సరానికి ఈ ప్రాంతంలో వరద సమస్య పూర్తిగా తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాల్ స్థానంలో ఆధునిక సదుపా యాలతో రెండు అంతస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కార్పొరేటర్లు రమేష్ బాబు, ఫయాజ్, తాహేర్, మజ్జిద్, ప్రవీణ్ కుమార్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, గౌస్ బాయ్, ఆమేర్, హదీద్, జావీద్, ఫిర్దోస్, సిలెమాన్, మజార్, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచానికి అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా : ఎమ్మెల్యే గండ్ర నత్యనారాయణ రావు



**భూపాలపల్లి / మీడియా టుడే జూన్ 21**
భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. 12వ అంతర్జాతీయ యోగాదినోత్సవం 2026 సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో యోగా ఫర్ హెల్ది ఏజింగ్అనే ఇతివృత్తంతో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యోగ ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరంతర యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, ఆరోగ్య, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి తోడ్పడుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న, పెద్దల వరకు ప్రతి ఒక్కరూ సాధన చేయాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాల వల్ల వత్తిడికి గురవుతూ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా వ్యర్థమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే మహాభాగ్యమని మనిషికి బలమైన పునాది ఆరోగ్యమని అని ఆయన పేర్కొన్నారు.అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. వయోభేదం లేకుండా అన్ని వయస్సుల వారు యోగా సాధన చేయాలని సూచించారు.జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డా. రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఆయుష్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం, హోమియోపతి తదితర వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. యోగ ఫర్ హెల్త్ ఏజింగ్ అనే ఈ సంవత్సరం థీమ్‌కు అనుగుణంగా యోగాను ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు.అనంతరం యోగా గురువు కుమార్ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను చేయిస్తూ, ప్రతి ఆసనం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ నోడల్ ఆఫీసర్ డా. కె. కృష్ణవేణి, మెడికల్ ఆఫీసర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, కొడవటంచ, కన్వీనర్ డా. ప్రేమ్ సాగర్, డిప్యూటీ నోడల్ ఆఫీసర్ డా. జగదీష్ ఖన్నా, డా. సదానందం, డా. అజయ్ తదితర ఆయుష్ వైద్యులు, యోగా గురువులు, ఆయుష్ సిబ్బంది, అడ్వకేట్ మాతంగి రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ముందడుగు...

## లింగంపల్లిని జిల్లాకే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## వార్డు సభ్యులతో కలిసి సమగ్ర అభివృద్ధికి కృషి

## సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 21 మీడియా టుడే :**
వికారాబాద్ జిల్లా, నవాబ్‌పేట్ మండలం, లింగంపల్లి గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. గ్రామ సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్ నాయకత్వంలో గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పాలకవర్గం పని చేస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు నింపుతోంది. గ్రామంలోని వీధుల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, దోమల నివారణ కోసం గడ్డి మందు పిచికారీ చేయించడం, తాగునీటి సరఫరాను బలోపేతం చేయడం వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అదేవిధంగా గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాలు అందించాలనే సంకల్పంతో నూతన పాలకవర్గం పని చేస్తోందని సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్ తెలిపారు. గ్రామంలో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్ మాట్లాడుతూ, "లింగంపల్లి గ్రామాన్ని మండలంలోనే కాకుండా జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టడమే మా లక్ష్యం. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయం. ప్రజల దీవెనలు, ప్రజల విశ్వాసమే మాకు బలం. గ్రామాభివృద్ధి కోసం ఎలాంటి రాజీ పడకుండా పనిచేస్తాం" అని అన్నారు. వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతూ ప్రజలతో నిరంతరం మమేకమవుతున్నారు. ప్రజల సూచనలు, సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిపై వెంటనే స్పందించడం వల్ల గ్రామ ప్రజల నుంచి పాలకవర్గానికి విశేష ఆదరణ లభిస్తోంది. గ్రామాభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారుతున్నాయి.అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తున్నామని పాలకవర్గం స్పష్టం చేసింది. గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణ వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు పాలకవర్గం వెల్లడించింది. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి లింగంపల్లి గ్రామాన్ని జిల్లాకే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేసింది. ప్రజల ఆశీర్వాదాలు, ప్రజల సహకారంతో లింగంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు నూతన పాలకవర్గం కట్టుబడి ఉందని సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్ మరియు వార్డు సభ్యులు సంయుక్తంగా ప్రకటించారు.

## ప్రజల ప్రశంసలు అందుకుంటున్న అశ్వాపురం ఇంచార్జ్ కార్యదర్శి కందిమళ్ల శ్రీకాంత్..

- ప్రభుత్వ పథకాలపై తనదైన శైలిలో ప్రజలకు అవగాహన
- ముందు మీ ఆరోగ్యం.. తర్వాతే పని అంటూ సఫారీ కార్మికుల్లో నింపిన భరోసా

**అశ్వాపురం, జూన్ 21(మీడియా టుడే):**




అశ్వాపురం గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కందిమళ్ల శ్రీకాంత్ కేవలం 92 రోజుల వ్యవధిలోనే గ్రామ ప్రజల మన్ననలు పొందారు. తన పనితీరు, ప్రజలతో సత్సంబంధాలు, సిబ్బందితో మానవీయ వైఖరితో ప్రత్యేక గుర్తింపు సాధించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక అమలులో ఆయన కీలక పాత్ర పోషించారు. గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించి ప్రశంసలు అందుకున్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణతో పాటు తోటి సిబ్బంది పట్ల మానవీయ దృక్పథాన్ని ప్రదర్శించిన శ్రీకాంత్, గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు, వర్కర్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. "ముందు మీ ఆరోగ్యం.. తర్వాతే పని. మీరు బాగుంటేనే మన ఊరు బాగుంటుంది" అనే సందేశంతో కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పర్యవేక్షణలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం వల్ల గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న కందిమళ్ల శ్రీకాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఆకాంక్షించారు.స్వల్ప కాలంలోనే సేవాభావం, క్రమశిక్షణ, మానవీయతతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కందిమళ్ల శ్రీకాంత్ సేవలు ఇతరులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పున పరీక్ష

**నీట్ పరీక్షకు 877 మంది అభ్యర్థుల హాజరు.**

**కట్టుదిట్టమైన ఏర్పాట్లతో సజావుగా ముగిసిన నీట్ పరీక్ష.**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 2)**



జోగులాంబ గద్వాల జిల్లాలో నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. గద్వాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలలతో పాటు బాలుర, బాలికోన్నత పాఠశాలలలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్షను సజావుగా నిర్వహించారు. మొత్తం 987 మంది అభ్యర్థులకు గాను 877 మంది పరీక్షకు హాజరైనరని, 110 మంది గైర్హాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఉదయం 11:00 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతి ఇవ్వడంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షను సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరిగిందని, పోలీసు బృందంతో ఆయా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును నియమించారన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నీట్ పరీక్షను విజయవంతం చేసినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు, తదితరులు పరీక్షను సజావుగా నిర్వహించేందుకు విధులు నిర్వహించారు.

## ఇటిక్యాల గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**జగదేవ్ పూర్ :జూన్ 21 (మీడియా టుడే)**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దీన రాజలింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ దీన రాజలింగం మాట్లాడుతూ యోగా అనేది భారత దేశపు పురాతనమైన విద్య అని, మానసిక, శారీరక ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏరోళ్ల నరేష్, స్థానిక ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కేదారి, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీధర్, ప్రైమరీ స్కూల్ టీచర్ శంకర్, పంచాయతీ కార్యదర్శి రేఖ, యోగా ఇన్‌స్ట్రక్టర్, కవిత మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 21:**

స్థానిక పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు సూర్య నమస్కారాలు ప్రాణాయం తరాసనం వృక్షాసనం వంటి ఆసనాలు వేశారు ఎస్సై మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో మానసిక ఒత్తిడి తగ్గించి శారీరక దృఢత్వం పెంచేందుకు యోగా ఉపయోగపడుతుందని ఎస్సై తెలిపారు ప్రజలకు యోగ పై అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు ప్రతి ఒక్కరూ రోజు 30 నిమిషాలు యోగాకు కేటాయించాలని యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నేలకొండపల్లి జూన్ 21 మీడియా టుడే**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం హై స్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు శ్రీ సత్య సాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ భద్రయ్య గురూజీ, శ్రీ మధు గురూజీలు పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్ర గురించి వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రాజేశ్వరపురంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని గురూజీలు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన రాజ్యేశ్వరపురం సర్పంచ్.దండరంగయ్యముతాపురం గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు. భారతీయ జనతా పార్టీ నాయకులు నున్నా రవికుమార్.ఇంటూరి అశోక్, దండా నరసింహారావు, బెల్లం లక్ష్మి బాగా మురళి, గరిణ వెంకటేశ్వర్లు,భువనగిరి యుగంధర్ లు నిర్వాహకులను పాల్గొన్నవారిని అభినందించారు.

# గద్వాల జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**యోగ క్రమశిక్షణతో కూడిన జీవన విధానం**

**యోగ నిత్యజీవితంలో ఒక భాగంగా కావాలి.**

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 21)** ప్రతిరోజు యోగ సాధన చేస్తే క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకొని ఆయుష్ ఆధ్వర్యంలో, జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్, పతంజలి యోగ సమితి సహకారంతో గద్వాల ఇండోర్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరంతర యోగ సాధనతో ఉత్సాహంగా ఉంటామని, ఏ పని తలపెట్టిన విజయవంతం అవుతుందని తెలిపారు. ఏ వృత్తిలో ఉన్న వారైనా నిత్యం యోగసనాలు చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు దృఢంగా ఉండడానికి కారణం వారు క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ , యోగ, ధ్యానం సాధన చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని నిరంతరం వ్యాయామం చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా మారతారని, ఫలితంగా చదువులో చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరికీ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రపంచానికి యోగ ప్రాముఖ్యత తెలిసేలా ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపుకునేందుకు గుర్తించిందన్నారు. మన దేశం ప్రపంచానికి అందించిన గొప్ప కానుక యోగ అని,యోగ వలన కలిగే లాభాలు తెలుసుకొని ప్రతి ఒక్కరూ నిరంతరం సాధన చేయాలని సూచించారు.యోగతో మనసుకు, శరీరానికి దృఢమైన బంధం ఏర్పడుతుందని ఒత్తిడి లేని జీవన విధానం అలవడుతుందన్నారు. సామరస్యంతో జీవించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలతో కలిసి ముఖ్య అతిధులు పలు యోగసనాలు చేశారు. అనంతరం పలువురు విద్యార్థులు,విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణ ప్రత్యేక ఆసనాలతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆయుష్ మెడికల్ అధికారి క్రాంతి కుమారి, స్టేడియం ఇన్చార్జి బషీర్ అహ్మద్, యోగ శిక్షకులు దేవదాస్, మధుగోపాల్, శ్వేత, వేణు, విశ్రాంత పిడి ప్రభాకర్, పలువురు కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల పార్టీ నాయకులు



**తొర్రూర్,జూన్ 21 (మీడియా టుడే)**

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశానుసారం బాధిత కుటుంబాలని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటాయపాలెం గ్రామానికి చెందిన ఉడుత బక్కయ్య ఇటీవల మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి లు బక్కయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేలు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు. మరియు అదే గ్రామానికి చెందిన పులిసేరు సమ్మయ్య మృతి చెందగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 3000 మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా జక్కన్న గారి స్ఫూర్తితో చీకటయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి ఉడుత బక్కయ్య కుటుంబ సభ్యులకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం మరియు పులిసేరి సమ్మయ్య కుటుంబ సభ్యులకు 1500 రూపాయల ఆర్థిక సహాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఒక్కొక్క కుటుంబానికి 4500 చొప్పున 9000/- వేల రూపాయల నగదు మరియు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. అనంతరం బాధితుని కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చీకటయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ పోడకంటి సరస్వతి శేఖర్, కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మాధవి సంపత్, గోపాలగిరి గ్రామ సర్పంచ్ యనమాల సావిత్రి శ్రీనివాస్, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, వల్లపు రాఘవులు,మహంకాళి సంపత్, యత్రం రాజు యాదవ్, బూర్గుల దస్తగిరి, పులి రామచంద్రయ్య, దిండి వీరన్న, గజ్జి మహేష్, వార్డు సభ్యులు వేల్పు కొండ యాకన్న, గజ్జి మనోహర్, వేల్పు కొండ శోభా మురళి, వేల్పుల వెంకన్న, మహంకాళి మోహన్ రావు, తండ రవి, సింగం దామోదర్, పల్లె దయాకర్, తండ యాకయ్య, తండా లింగయ్య, తండ అశోక్, ఎండి సలీమా, హిమం సాహెబ్, చంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూన్ 21:**



కొడకండ్ల మండల కేంద్రంలోని బోధసు వెంకటయ్య , (కరెంట్ మెకానిక్) కర్రె శోభన్ లు అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఆదివారం రోజు పరామర్శించారు. అనంతరం కుక్కల దాడిలో మేకలు మృతి చెందగా , పిడుగు పాటు కు గురైన అందే సుజాత ఆరోగ్యం పరిస్తితి నీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బతుల వెంకన్న,వార్డు సభ్యులు కోట రాజు, అందే అరుణ్ కుమార్, బోదసు పద్మ సాయి,నాయకులు మసురం మనోహర్, అందే వెంకన్న, అందే మల్లేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధిలో పరుగులు తీస్తున్న గ్రామపంచాయతీ

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 21:**



ఈరోజు కొండయ్య గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ నూతన బిల్డింగు శాంక్షన్ చేయించడం జరిగినది ఈ సందర్భంగా సర్పంచ్ కోటిరెడ్డి మాట్లాడుతూ కొండయ్య గూడెం గ్రామ అభివృద్ధికి భారీ నీటిపారుదల శాఖ మాత్యులు చేస్తున్న కృషిని అభినందించారు అలాగే ఈరోజు నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ కు ముగ్గులు పోయడం జరిగినది ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి మరియు పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణ్ ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి వార్డ్ మెంబర్లు అంబటి మోహన్ రెడ్డి కందుల నాగిరెడ్డి సునీత శోభన్ బాబు కేతిరెడ్డి చెన్నారెడ్డి మరియు కందుల సైదిరెడ్డి కందుల సైదిరెడ్డి సామల లక్ష్మారెడ్డి కర్ణ సైదిరెడ్డి బుడమ వీరయ్య కందుల సైదిరెడ్డి కందుల శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం : కొర్తివాడ రాజేందర్




**మణుగూరు, జూన్ 21(మీడియా టుడే):**

నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్న మణుగూరు వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) కొర్తివాడ రాజేందర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన "డాఫ్ట్ టూ డస్క్" కార్యక్రమంలో భాగంగా పది సేవా కార్యక్రమాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మినీ మేడారం జాతర సందర్భంగా అన్నదానం, శివరాత్రి రోజున భక్తులకు మజ్జిగ, ప్రసాదం పంపిణీ, జాతీయ పండుగల సందర్భంగా వృద్ధులు, పేదలకు చీరల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా వాసవీ క్లబ్ ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఈ సందర్భంగా మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో రక్తదాతల వివరాల ఫ్లెక్సీ, సిమెంట్ బెంచీ ఏర్పాటు, భవిత దివ్యాంగుల పాఠశాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు శాలువాల వితరణ, వాసవీ సురక్షా బస్టాండ్ వద్ద అత్యవసర నంబర్ల బోర్డు ఏర్పాటు, సాయినగర్ గోశాలకు రూ.10 వేల విలువైన గ్రాసం అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ఐపీసీ చీమకుర్తి రాజమనోహర్ రావు, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య, పలువురు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 21:**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్ గారు ప్రాథమిక పాఠశాల గరిడేపల్లి నందు పాల్గొని యోగాసనాలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు వ్యక్తి యొక్క మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారుఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి , దీప్తి , కిషోర్ బాబు, సౌజన్య సిఆర్పిలు రామకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్-యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్-యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ (బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 అంక్షాలు అమలులో ఉంటుందన్నారు.శాంతి నగర్ కాలేజ్ సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## గాయపడిన నాయకుడు నట్టే సైదయ్యను పరామర్శించిన బడుగుల లింగయ్య యాదవ్

**పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 21:**

మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నట్టే సైదయ్యను మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ నెల 17న హుజూర్నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా గోపాలపురం బ్రిడ్జి సమీపంలోని మిల్లుకు సంబంధించిన రేకులు గాలి దుమారానికి రోడ్డుపైకి వచ్చి నట్టే సైదయ్య ప్రయాణిస్తున్న బైక్‌పై పడడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన రెండు కాళ్లు విరిగి సూర్యాపేట అమ్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న బడుగుల లింగయ్య యాదవ్, కడియం వెంకట్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సైదయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి, పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షుడు హరిబండ సురేష్ బాబు, మాజీ ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల శీను, బండ్ల గోపాలు, ప్రధాని వీరస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103